
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 11 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 38/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ఏపీ ఈసెట్ 2025 నోటిఫికేషన్ వచ్చేసింది..



## సందర్భం వస్తే ఆమరణ దీక్ష చేస్తా..

**చిట్‌చాట్‌లో సీఎం సంచలన కామెంట్స్**

- కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే..
- ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానే..
- స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు?
- అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు
- కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు రేవంత్...
- క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు
- తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తా..
- కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శలు
- రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిల పక్షం పెడితే బీజేపీ రాలేదు
- తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత..కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..?

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు రేవంత్‌రెడ్డి. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు రేవంత్. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్

2



## తెలంగాణ గ్రూప్ -1 ఫలితాలు విడుదల..



### ప్రణయ్ కేసులో తీర్పుతో 2 కుటుంబాల్లో

## భావోద్వేగం..!

**కొడుకుని తలుచుకుని ప్రణయ్ తల్లిదండ్రుల కన్నీరు**

ప్రణయ్ కేసులో తీర్పుతో 2 కుటుంబాల్లో భావోద్వేగం నెలకొంది. కొడుకుని తలుచుకుని ప్రణయ్ తల్లిదండ్రుల కన్నీరు పెట్టుకున్నారు. మిర్యాలగూడలో ప్రణయ్ సమాధి దగ్గర పేరెంట్స్ నివాళులు అర్పించారు. హత్య కేసులో అమృత బాబాయ్ శ్రవణ్‌కి జీవితఖైదు విధించింది కోర్టు. శిక్ష పడడానికి అమృతే కారణమంటూ శ్రవణ్ భార్యాపిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. ప్రణయ్ కేసు సమాజానికి గుణపాఠం కావాలని అటు పోలీసులు చెప్పారు. రెండు కుటుంబాలు..

ప్రణయ్ కేసులో తీర్పుతో 2 కుటుంబాల్లో భావోద్వేగం నెలకొంది. కొడుకుని తలుచుకుని ప్రణయ్ తల్లిదండ్రుల కన్నీరు పెట్టుకున్నారు. మిర్యాలగూడలో ప్రణయ్ సమాధి దగ్గర పేరెంట్స్ నివాళులు అర్పించారు. హత్య కేసులో అమృత బాబాయ్ శ్రవణ్‌కి జీవితఖైదు విధించింది కోర్టు. శిక్ష పడడానికి అమృతే కారణమంటూ శ్రవణ్ భార్యాపిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. ప్రణయ్ కేసు సమాజానికి గుణపాఠం కావాలని అటు పోలీసులు చెప్పారు. రెండు కుటుంబాలు నష్టపోయాయని నాటి ఎస్పీ రంగనాథ్ తెలిపారు. కోర్టు తీర్పు తర్వాత ప్రణయ్ తండ్రి బాలస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తీర్పు నేరస్తులకు కనువిప్పు కావాలన్నారు బాలస్వామి. కులం పేరుతో కన్నకూతుళ్లను చంపేవారికి

..2వ పేజీలో

# ప్రణయ్ హత్య కేసులో కోర్టు..

# సంచలన తీర్పు..!

## A2కి ఉరిశిక్ష

- 2018లో నల్లగొండ జిల్లాలో జరిగిన పరువు హత్య తీవ్ర సంచలనం రేపింది
- ఈ పరువు హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది
- ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్స్ కోర్టులో 5 సంవత్సరాల 9 నెలల పాటు జరిగిన కేసు విచారణ







ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఏ2 శుభాష్ శర్మకు ఉరి శిక్ష విధించింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధించింది. కాగా ఈ కేసులో ఏ1గా ఉన్న అమృత తండ్రి అమృతరావు గతంలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విషయం తెలిసిందే.. 2018లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన పరువు హత్య తీవ్ర సంచలనం రేపింది. మిర్యాలగూడకు చెందిన మారుతీరావు కూతురు అమృత, అదే ఊరికి చెందిన ప్రణయ్‌లు స్కూల్ ఏజ్ నుంచే ప్రేమించుకుని 2018లో పెళ్లి చేసుకున్నారు. తన కుమార్తె కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతో తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో 2018 సెప్టెంబరు 14వ తేదీన ప్రణయ్‌ను హత్య చేయించాడు. ఈ పరువు హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మృతుడు ప్రణయ్ తండ్రి బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదుతో 8 మందిపై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ల కింద మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరిపి 2019 జూన్ 12న 1600 పేజీల్లో చార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ జరిపిన పోలీసులు,

..2వ పేజీలో


ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. A2కి ఉరి శిక్ష, మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. ప్రణయ్ హత్య కేసులో A-1 మారుతీరావు, A-2 బిహార్‌కు చెందిన సుభాష్ శర్మ, A-3 అస్గర్ అలీ, A-4 అబ్దుల్లా బారి, A-5 ఎంఏ కరీం, A-6 శ్రవణ్ కుమార్, A-7 శివ, A-8 నిజాం. ఇక ఈ కేసు విచారణ కొనసాగుతున్న సమయంలోనే ప్రధాన నిందితుడు మారుతీరావు...2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు.

### పన్నులు తగ్గించాలని

## కోరవద్దు

- జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దు
- పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం
- ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వం
- తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాం
- కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదు..
- ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి.. పేదల అవసరాలకు వినియోగించడం దార్శనికత
- దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ
- మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చు
- భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాలి : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

..2వ పేజీలో




### వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం..

# ఏముంది?

**పిఠాపురం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అడ్డా...**

- పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సీనియర్ నేత..
- ఆయన అంశం తెదేపా అంతర్గత వ్యవహారం
- ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు పిఠాపురం
- మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావ సభ నిర్వహిస్తాం
- పిఠాపురం ప్రజలకు కృతజ్ఞత చెప్పేందుకే దీన్ని ఏర్పాటు చేశాం
- సభ పూర్తయ్యాక పారిశుద్ధ్య బాధ్యత కూడా మేం తీసుకుంటాం
- పర్యావరణం గురించి ఏ పార్టీ ఇంతలా ఆలోచించదు
- మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి:** పిఠాపురం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అడ్డా అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై ఆయన స్పందించారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. "పిఠాపురం మాజీ ఎమ్మెల్యే



వర్మ సీనియర్ నేత. ఆయన అంశం తెదేపా అంతర్గత వ్యవహారం. వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది? ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు పిఠాపురం మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావ సభ నిర్వహిస్తాం. పిఠాపురం ప్రజలకు కృతజ్ఞత చెప్పేందుకే దీన్ని ఏర్పాటు చేశాం. సభ పూర్తయ్యాక పారిశుద్ధ్య బాధ్యత కూడా మేం తీసుకుంటాం. పర్యావరణం గురించి ఏ పార్టీ ఇంతలా ఆలోచించదు"అని నాదెండ్ల మనోహర్ అన్నారు.

### ఇక పుస్తకాల మోతకు

## గుడ్‌బై.

**పాఠశాల విద్యలోనూ సెమిస్టర్ విధానం షురూ!**



2025-26 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యార్థులకు పుస్తకాల మోత తగ్గించేందుకు కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చకచకా చేస్తుంది. ప్రత్యేకంగా పుస్తకాలను ముద్రించేందుకు చర్యలు చేపట్టింది..

..2లో..

### ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ.. నామినేషన్లు దాఖలు చేసిన

## తెదేపా అభ్యర్థులు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు.

**అమరావతి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు.

# ప్రణయ్ కేసులో తీర్పుతో 2 కుటుంబాల్లో భావోద్వేగం..!

**(మొదటిపేజి తరువాయి)** ఈ తీర్పు కనువిప్పు కావాలని చెప్పారు. ప్రణయ్ హత్య తర్వాత తాము చాలా నష్టపోయామని బాలస్వామి చెప్పారు. తమకు కొడుకు లేకుండా పోయాడు.. అమృతకు తండ్రిలేకుండా పోయాడు.. అమృత తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.. న్యాయం కోసం ఆరున్నరేళ్లు ఎదురుచూశామని బాలస్వామి భావోద్వేగం చెందారు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో ప్రణయ్ దారుణ హత్యకు గురయ్యాడు. అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘటన సంచలనం రేపింది. 2018లో అమృత, ప్రణయ్‌లు



కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. కూతురు కులాంతర ప్రేమ వివాహం ఇష్టం లేని తండ్రి మారుతి రావు సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను హత్య చేయించాడు. ప్రణయ్ తండ్రి బాలస్వామి ఫిర్యాదుతో 8 మందిపై కేసు నమోదైంది. 2019 జూన్ 12న పోలీసులు 1600 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఐదేళ్ల 9 నెలల పాటు విచారణ సాగింది. కేసు విచారణలో ఉండగానే ఏ1 నిందితుడు అమృత తండ్రి మారుతీరావు 2020 మార్చి 7న హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు.

## ప్రణయ్ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు..!

**(మొదటిపేజి తరువాయి)** ప్రణయ్ హత్య కేసులో 8 మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించారు. ఆ తర్వాత ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్స్ కోర్టులో 5 సంవత్సరాల 9 నెలల పాటు కేసు విచారణ జరిగింది. చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్ట్, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించింది. ఇవాళ తుది తీర్పు వెలువరించింది. . ఏ2 సుభాష్ శర్మకు మరణ శిక్ష.. మిగిలిన నిందితులకు జీవితఖైదు విధించింది. ప్రణయ్ హత్య కేసులో A-1 మారుతీరావు, A-2 బిహార్‌కు చెందిన సుభాష్ శర్మ, A-3 అస్గర్ అలీ, A-4 అబ్దుల్లా బారి, A-5 ఎంఏ కరీం, A-6 శ్రవణ్ కుమార్, A-7 శివ, A-8 నిజాం. ఇక ఈ కేసు విచారణ కొనసాగుతున్న సమయంలోనే ప్రధాన నిందితుడు మారుతీరావు..2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసులో A-2 సుభాష్ శర్మ, A-3 అస్గర్ అలీ విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్ పై విడుదలై కోర్టు విచారణకు హాజరయ్యారు.



## తెలంగాణ గ్రూప్ -1 ఫలితాలు విడుదల..

తెలంగాణలో 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షలో అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలను





టీజీపీఎస్సీ సోమవారం మధ్యాహ్నం వెల్లడించింది. గతేడాదిలో జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరైన విషయం తెలిసిందే. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ టీజీపీఎస్సీ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను మార్చి 16 సాయంత్రం 5గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని టీజీపీఎస్సీ సూచించింది. మరోవైపు, అభ్యర్థులకు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించింది. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో మార్చి 10 నుంచి 24వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసి.. దాని ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలవనున్నారు. నోటిఫికేషన్‌లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. మార్కుల షీట్‌లు డౌన్‌లోడ్/ రీకౌంటింగ్ దరఖాస్తుకు సంబంధించి ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే.. అభ్యర్థులు 040-23542185/040-23542187 లేదా helpdesk@tspsc.gov.in ద్వారా సంప్రదించవచ్చని సూచించింది.

## పన్నులు తగ్గించాలని కోరవద్దు

- జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దు
- పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం
- ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వం
- తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాం
- కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదు..
- ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం దార్శనికత
- దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ
- మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చు
- భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాలి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**ఢిల్లీ:** జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు



చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ఇక పుస్తకాల మోతకు గుడ్‌బై..

**పాఠశాల విద్యలోనూ సెమిస్టర్ విధానం షురూ!**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల మోత తగ్గించేందుకు విద్యాశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. దీంతో ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగత వరకు విద్యార్థులందరికీ సెమిస్టర్ల వారీగా పాఠ్యపుస్తకాలు అందించనుంది. మొదటి సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను బడులు తెరిచిన తర్వాత జూన్‌లో ఇస్తారు. మొదటి సెమిస్టర్ పూర్తయ్యాక రెండో సెమిస్టర్



పుస్తకాలు కూడా అందజేస్తారు. సెమిస్టర్ విధానం వల్ల ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు కేవలం రెండు పుస్తకాలే ఉంటాయి. ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లతో కలిపి మొత్తం ఆరు పుస్తకాలు ఇచ్చేవారు. విద్యాశాఖ తాజా నిర్ణయంతో తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్య పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంగా, వీటికి సంబంధించిన వర్క్‌బుక్‌లను మరొక పుస్తకంగా ఇస్తారన్నమాట. ఈ రెండు పుస్తకాలు రెండు సెమిస్టర్లుగా విద్యార్థులకు అందిస్తారు. ఇక మూడు, నాలుగు, ఐదు తరగతులకు నాలుగు పాఠ్యపుస్తకాల చొప్పున అందిస్తారు. తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులకు కలిపి ఒకటి, గణితం, ఈవీఎస్ కలిపి మరొకటి ఉంటుంది. ఇక వీటికి వర్క్‌బుక్‌లను మరో రెండు ఇస్తారు. ఇలా చేయడం ద్వారా విద్యార్థులకు పుస్తకాల మోత భారీగా తగ్గనుంది. అటు ఆరు నుంచి 9వ తరగతి వరకు కూడా విద్యార్థుల పాఠ్యపుస్తకాలను భారీగా తగ్గించారు. తెలుగు, ఆంగ్లం, హిందీలకు కలిపి ఒకే పుస్తకంగా రానుంది. మిగతావి మాత్రం సబ్జెక్టు వారీగా విడివిడిగా అందిస్తారు. అంతేకాకుండా అన్ని తరగతుల పుస్తకాల సైజు కూడా బాగా తగ్గింది. ముఖ్యంగా లాంగ్వేజ్ పుస్తకాలన్నీ ఒకే పుస్తకంగా రావడంతో బరువు చాలా వరకు తగ్గింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆదేశాల ప్రకారం సెమిస్టర్ విధానాన్ని తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు మోడల్ విద్యను ప్రవేశపెట్టేందుకు కూడా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొత్తం 10 వేల వరకు మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయనుంది. పిల్లల ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా 'యాక్టివ్ ఆంధ్ర' కార్యక్రమాన్ని తీసుకొస్తోంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు కూడా కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలనే ఇవ్వాలని నిర్ణయించింది. ఉపాధ్యాయుల బదిలీలకు కొత్త చట్టం తీసుకురావడంతోపాటు ఉపాధ్యాయుల సర్వీసు వివరాలను ఆన్‌లైన్ చేసింది. తద్వారా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు ఇదే ప్రామాణికంగా మారనుంది. అలాగే వచ్చే ఏడాది పాఠశాలల్లో లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను తీసుకొస్తున్నారు. ఇలా ఎన్నో విప్లవాత్మక మార్పులను విద్యావిధానంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభంకానున్నాయి.

# సందర్భం వస్తే ఆమరణ దీక్ష చేస్తా..

**(మొదటిపేజి తరువాయి)** భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు సీఎం రేవంత్. ఇక కిషన్‌రెడ్డిపైనా రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిల పక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు



ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు.. బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే SLBC పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం కార్యక్రమం

**తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ**

**పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం కార్యక్రమానికి 29 ఫిర్యాదులు**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 10: సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) ఎన్. బి.ఎం మురళీకృష్ణ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించినారు. ప్రతి సోమవారం



నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా ది. 10.03.25 తేదీన తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఫిర్యాదులను పరిశీలించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి,సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 29 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.

### కనుల పండువగా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

**నరసింహ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల**

**స్వామివారికి ప్రత్యేక పూజలు**

**తూర్పుగోదావరి /కోరుకొండ మార్చి 10 సూర్య న్యూస్:** కోరుకొండ గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో భాగంగా నేడు భారీ ఎత్తున జరిగిన రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు





ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వర సతీమణి బత్తుల వెంకటలక్ష్మి అనంతరం ఆలయ విశిష్టతను తెలియజేసే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్ర దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది .స్వామి వారి పల్లకి మోస్తూ గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లిన ఎమ్మెల్యే బత్తుల ఒక ప్రజా ప్రతినిధిగా కాకుండా సాధారణ పౌరుడిలా ఈ రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని నేను మీలో ఒకడిని అంటూ మరోసారి రుజువు చేసి స్వామి రథోత్సవంలో భాగంగా కొబ్బరి కాయ కొట్టి తాళ్లతో రథాన్ని అశేష భక్త జనులతో కలిసి ముందుకు లాగి రథోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించడం జరిగిందని సర్వ మానవాళిని రక్షించాలని రాజానగరం నియోజకవర్గం ప్రజలందరూ కూడా సుఖంగా సంతోషంగా హాయిగా ఆనందంగా ఉండాలని అలాగే స్వామి వారి అనుగ్రహం అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాని ఆ స్వామి వారిని మానవాళి కోసం, లోకకల్యాణం కోసం.. సమస్త మానవాళిని కాపాడాలని కోరుకున్నానని తెలియజేసారు. స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పల్లకీ మోసే అవకాశం లభించడం పూర్వ జన్మ సుకృతం అన్నారు.ఈ అవకాశాన్ని స్వామి వారి అనుగ్రహం మరియు నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు , భక్తులు భారీగా పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస రావు సమక్షంలో బీజేపీలోకి భారీ చేరికలు

**రంపయర్రంపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో 200 కుటుంబాలు పార్టీలోకి చేరిక**

**తూర్పుగోదావరి /గోకవరం మార్చి10 సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. గోకవరం మండ లంలో రంపయర్రం పాలెం గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపం లోని మామిడితోట వద్ద యువ నాయకుడు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు





గ్రామస్తులు, యువత బైక్ ర్యాలీతో, పూలు జల్లుతూ, తీన్మార్ డప్పులతో హారతులు పట్టి, ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. ముందుగా కంబాల శ్రీనివాసరావు రంప యర్రంపాలెం గ్రామ యువ నాయకుడు ఉంగరాల మణిరత్నంకి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తరువాత 200 కుటుంబాలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్లో ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. రంపయర్రంపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చిన వారి కష్టాన్ని తీరుస్తానన్నారు. ఈ గ్రామం నుంచి మణిరత్నం లాంటి యువ నాయకుడు పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. తనకు కుల, మతా, రాజకీయాలతో సంబంధం లేదని, ముందు మానవత్వమే ముఖ్యమన్నారు. కష్టం ఎక్కడుంటే అక్కడ కంబాల సహాయం తప్పక ఉంటుందన్నారు. జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజవర్గల గ్రామాలలో తమ సేవా కార్యక్రమం విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. ధర్మాన్ని నమ్ముకుని, మంచి పనులు చేస్తే, ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. రంపయర్రం పాలెం గ్రామస్తులు తనపై చూపించిన ఆదరభిమానాలకు వెలకట్టలేనివి అన్నారు. తాను ఏదో ఆశించి కార్యక్రమాలు నిర్వహించడం లేదని, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశం సురక్షితంగా ఉండుదన్నారు. అనంతరం మణిరత్నం మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాలు నచ్చి, పార్టీలో చేరడం జరిగిందన్నారు. కంబాల శ్రీనివాసరావు సారధ్యంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దేశాల నరేష్, పసల గణేష్, కాళ్ళ బుజ్జి, కంబాల త్రిమూర్తులు, శేషు, అరిసేపు సూరి బాబు, దొర బాబు, కర్రిబండ వెంకటేశ్వరరావు, సుభద్ర, సత్యవతి, శ్రీరామ చంద్రమూర్తి, కందిగట్ల మూర్తి, అంబటి ప్రసాద్, మందపాటి సతీష్, కరణం కోటేశ్వరరావు, పెనుగంటి సురేష్, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

### 12 న దిగంబర దివానె...
# మూగితాత ఉరుసు

**దేవనకొండ మార్చి10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో కొలువైన దిగంబర దివానె మూగితాత ఉరుసు ఈ నెల 12వ తేదీ బుధవారం రోజు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ



సభ్యులు తెలిపారు. అనంతరం వారు సూర్య న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మండల ప్రజలు, భక్తాదులు సమక్షంలో గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఉరుసు ఉత్సవాలలో భాగంగా ఈ యేడాది కూడా 11వ తేదీన గంధం, 12వ తేదీన ఉరుసు,13వ తేదీ జియారత్ కార్యక్రమాలతో మూగి తాత ఉరుసు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని దర్గా కమిటీ పెద్దలు తెలియజేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలియజేశారు.

### శ్రీ చైతన్య నందుప్రీ ప్రైమరీ
# ఓపెన్ హౌస్ ప్రోగ్రాం

**దేవరపల్లి మార్చి 10సూర్య న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య పాఠశాలనందు సోమవారం నాడు ప్రీ - ప్రేమరీ "ఓపెన్ హస్" ప్రోగ్రామ్ నిర్వహించారు. దానిలో భాగంగా ప్రీ ప్రైమరీ






విద్యార్థిని విద్యార్థులు ప్రాజెక్టు వర్క్స్, చార్ట్స్ తీసుకు వచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్య క్రమంలో తల్లిదండ్రులు వచ్చి తమ పిల్లల మొక్క సృజనాత్మకత అనేది పాఠాలు బోధించే ఉపాధ్యాయులపై ఉంటుందని చెప్పారు. మరియు తమ పిల్లల్లో దాగి ఉన్న సృజనాల్మోకతను ఈ ప్రోగ్రామ్ ద్వారం బయట పెట్టిన ప్రీప్రైమరీ టీచర్స్ కి ఆనందంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల కిషోర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండె విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత మరియు విజ్ఞాన రంగం పరంగా వారి ఆసక్తిని వెలికి తీసే పరంగా మా ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని వ్యక్తం చేశారు. ఏ.జి.యం పార్ధ సారథి మాట్లాడుతు పిల్లలోని నైపుణ్యాన్ని అభివృద్ధి చెందడంలో ఉపాధ్యాయులతో పాటుగా ప్రతి ఒక్క తల్లి దండ్రుల సహకారం ఉందని చెప్తూ ఆనందన్ని వ్యక్తం చేశారు.

### మహిళా అబలకాదు సబల...
# స్త్రీ లేనిదే సృష్టి లేదు

**దేవరపల్లి మార్చి 10సూర్య న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి దేవరపల్లి మండల శాఖ అంతర్జాతీయ మహిళా



దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 9 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశ రావు పాల్గొన్నారు. సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ మహిళ అబల కాదు సబల అన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళ పురుషులతో సమానంగా రాణిస్తున్నది అన్నారు. స్త్రీ లేనిదే సృష్టి లేదు అన్నారు. గౌరవ అధ్యక్షులు కేశిరాజు సీతారామయ్య మాట్లాడుతూ ఎక్కడ స్త్రీ గౌరవించబడుతుందో అక్కడ సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. అధ్యక్షులు పప్పు వెంకట రామారావు మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. కోశాధికారి గద్దే కృష్ణారావు మాట్లాడుతూ మహిళ కుటుంబాన్ని ఎంతో నేర్పుతో నడుపుతున్నది అన్నారు. కేసిరాజు భారతీదేవి ,వీరవల్లి శేషమణి, పాతాళ అన్నమ్మ, మేరీ వజ్రం, నిర్మలాదేవి, సుగుణలత, పద్మజ, మేరీ సరోజినీ మరియు అరుణ కుమారి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలిచెర్ల సూర్యనారాయణమూర్తి యలమాటి సత్యనారాయణ, మరియు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా హక్కుల సాధనకు
# పోరాటాలకు మార్గం

**సిఐటియు అధ్యక్షురాలు మల్లెపూడి వెంకటలక్ష్మి**

**దేవరపల్లి మార్చి 08 సూర్య న్యూస్** శ్రామిక మహిళల హక్కుల సాధనకు పోరాటాల మార్గమని సిఐటియు గౌరవ అధ్యక్షురాలు మల్లిపూడి వెంకటలక్ష్మి అన్నారు. శనివారం




అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు తొర్లపాటి ఇందిరా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న శ్రామిక మహిళల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూడడం తగదు అన్నారు కనీస వేతనాలు శ్రామిక మహిళలకు అమలు కావటం లేదన్నారు అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారని కనీస వేతనం 26 వేల రూపాయలు స్కీం వర్కర్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు దేవరపల్లి పరిసర గ్రామాలలో జీడిపిక్కలు ఉలవటం పూతరేకులు తీయడం వంటి పనులలో ఇంటి వద్ద నుండి అత్యధిక మహిళలు పనిచేస్తున్నారని వారికి ఎటువంటి సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఈ రంగాల్లో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు ఐకెపి యానిమేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే స్వరూప రాణి సిఐటియు మండల కార్యదర్శి భగత్ రైతు సంఘం నాయకులు ఉండవల్లి కృష్ణారావు లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నాయకుడు దుగ్గిన మాణిక్యం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆయన పత్తి శ్రీనివాసరావు, ఆశ వర్కర్ల శిర ఝాన్సీ రాపాక, స్వర్ణ షేక్ హసీనా, ఆకుల ప్రసన్న, కే. పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### చేనేత కార్మికుల సమస్యలను...
# వెంటనే పరిష్కారం చేయాలి

**పెద్దవడుగూరు మార్చి 10 సూర్య న్యూస్:** మండలంలోని కిష్టిపాడు గ్రామంలో సీపీఐ నూతన గ్రామ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి వి వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ కిష్టిపాడు గ్రామంలో చేనేత కార్మికులు చాలామంది చేనేత పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు కానీ ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు సరైన ప్రోత్సాహం లేక చేనేత రంగం పూర్తిగా కుంటు పడిపోతున్నది. చాలా మంది స్తోమత లేక కూలి మగ్గము నేస్తూ చాలీ చాలని కూలీతో జీవన పోరాటము చేస్తున్నారు. కావున ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరి నేతన్న నేస్తం సంవత్సరానికి 36 వేల రూపాయలు నేత కార్మికునికి ఇవ్వాలని ,మరియు 45 సంవత్సరాలకే చేనేత కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని చేనేత




కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించాలని అన్ని విధాలుగా చేనేత కార్మిక ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. సీపీఐ నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగా అల్లాబకాష్ ,సహయ కార్యదర్శులుగా బద్దెల రామాంజనేయులు, శేషు గోపాల్ 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రంగస్వామి, వి రామాంజనేయులు, డి.రంగస్వామి,దాసు, చిన్న మద్దిలేటి ,గంగన్న ,చిన్న గంగులు, కంబగిరి, తదితరులు పాల్గొన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన..
## మాజీ ఎమ్మెల్యేలు జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆర్ జితేందర్ గౌడ్

**పామిడి మార్చి 10 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి అక్క కూతురు పెళ్లి ఆదివారం పట్టణంలో





కొగటం కళ్యాణ మండపం నందు పెళ్లి జరుగుతుంది రావాలని ఆహ్వానించగా అందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివ యాదవ్ పెళ్లికి హాజరై వధూవరులని ఆశీర్వదించారు అనంతరం మాజీ ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నాయకులు రావడంతో ఆ పెళ్లిలో కార్యకర్తలను సమస్యలు అడుగు తెలుసుకోవడమే గాక ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించడంతో ప్రతి ఒక్క కార్యకర్త సంతోషం హర్షం వ్యక్తం చేశారు పాలు పార్టీల నాయకులు వచ్చినందుకు ఎంహెచ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోగటం విజయభాస్కర్ రెడ్డి ,పవన్ కుమార్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్ ,ఉప్పర రామాంజనేయులు, జింకల సంజీవ, ఎం హెచ్ శంకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కొనేవారు లేక దిక్కు తోచక పండించిన పంట
# రైతు ఎదురుచూపు..!

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 10 సూర్య న్యూస్ :** జిల్లాలోని వీర్లపాడు కంచికచర్ల మండలాల్లో రైతులు అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పండించిన పెసరు కొనేవారు లేక దిక్కుతోచని



స్థితిలో ఉన్నారు. మెట్ట ప్రాంతమైన నందిగామ డివిజన్లో అధికారి లెక్కల ప్రకారం ఈ ఏడాది పెసర సుమారు 3674 హెక్టార్లలో సాగు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని కంచికచర్ల , వీరులపాడు మండలాల్లో రైతులు ఎక్కువగా పెసర ఎక్కువగా సాగు చేస్తున్నారు, పెసర కోసి పంట చేతికొచ్చి సుమారు ఆరు నెలలు అయినా కొనేవారు లేక రైతులు బయట తీసుకొచ్చిన అప్పును తీర్చలేక రైతులు సతమతమవుతున్నారు, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 8,682 రూపాయలు, బయట బహిరంగ మార్కెట్లో 6, 000 కే కొనుగోలు చేస్తున్నారు .నాఫైడ్ అధికారులు ఇంతవరకు మార్కెట్ యార్డ్ ద్వారా పెసలు కొనుగోలు చేయక పోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ యార్డ్ లో పెసలు నిల్వ ఉండటం వల్ల పురుగు పడుతుందని రైతులు వాపోతున్నారు, కొంతమంది రైతులుశీతల గిడ్డంగులకు తరలించినారు. శీతల గిడ్డంగిల్లో అద్దెలు కట్టలేక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి వెంటనే నా ఫైడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రెండు మండలాల రైతులు కోరుతున్నారు.

### ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రచార రథాన్ని ప్రారంభించిన
## ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు

**పోలవరం మార్చి 09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చేగొండపల్లి గ్రామంలో మార్చి 12వ తేదీ బుధవారం ITDS స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ONGC సౌజన్యంతో




రాజమహేంద్రవరం గౌతమీ నేత్రాలయ నేత్ర వైద్య నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించుచున్న ఉచిత నేత్ర శిబిరాన్ని ఆదివారం ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో గిరిజనులు నేత్ర సంబంధ ఇతర జనరల్ వైద్యాలు ఉచితంగా సేవలందిస్తున్న గిరిజన అభివృద్ధికి తోడ్పడుతున్న ITDS స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు ప్రతి ఒక్కరూ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో%xుణూ% సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ,చేగొండపల్లి గ్రామ సర్పెంచ్ జారం సీతారామలక్ష్మి గుంజవరం గ్రామ సర్పంచ్ కలం బాపిరాజు, ఎస్టీ యూనియన్ నాయకులు పాతకోట పోసి రావు, నియోజవర్గ నాయకులు కాటాల వెంకటేశ్వరరావు %xుణూ% సంస్థ ప్రతినిధులు గంగు రామలక్ష్మి, ఎం ఫిలోమని ఆప్తమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ముచ్చక రంజిత్ కుమార్ దొర, టీడీపీ నాయకులు ఎం.శివకృష్ణ, బి.బుల్లి దొర, ఎం .నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అవినీతి అధికారులను...
# అందలం ఎక్కించవద్దు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్**

**వేంపల్లి మార్చి 10సూర్య న్యూస్ :** వేంపల్లి గ్రామ పంచాయతీ లో అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు కడపలో జిల్లా పంచాయతి అధికారి రాజ్యలక్ష్మి ని కలసి వినతి పత్రం ఇచ్చారు అనం తరం మాట్లాడుతూ 2019-2022మధ్య కాలంలో జరిగిన పంచాయితీ కార్యాలయంలో ఇస్తానుసారం ప్రజల వద్ద పన్నులు వసూలు చేసి ప్రభత్వానికి జమ చేయకుండా తమ స్వంతానికి 76లక్షల రూపాయలు పై చిలుకు మొత్తాన్ని వాడుకున్నట్లు తెలిపారు. ఐతే వారి పై జిల్లా అధికారుల వద్ద విచారణ చేసి నివేదిక సమర్పించినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. అదే విధంగా ఇక్కడ అవినీతి కి పాల్పడినాడనే నేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ మీద పోరుమామిళ్ల కు బదిలీ చేస్తే అక్కడ కూడా అవినీతి కి పాల్పడి తిరిగి వేంపల్లి కి వచ్చి ఇరవై నెలలుగా ఏపని చేయకుండా జీతం తీసుకుంటున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అవినీతి ఆరోపణలు లేని సమర్ధవంతమైన అధికారులను గ్రామ పంచాయతీ లో నియమించి అభివృద్ధికి సహకరించాలని కోరగా అన్నిరకాలగా పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా పని చేసే వాళ్లనే నియమిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర తదితరులు పాల్గొన్నారు.



### ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి
# భక్తులు విరాళం

**ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం అందజేశారు**

**ఆత్రేయపురం మార్చి10 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనకాల స్త్రీ రూపం కలిగిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందించారు. హైదరాబాద్ కు చెందిన సుంకర హరినాథ్, సత్యవతి వారు ఇరువురు కలిసి 11.900 గ్రా.ల వెండి మువ్వల మొలతాడు రూ.1,190 విలువ అలాగే అన్నదానం పథకమునకు రూ. 10,116 ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ఈవో భాగవతల వెంకటరమణమూర్తి దాతలకు ఆశీర్వచనం చేయించి స్వామి వారి చిత్రపటం, శేష వస్త్రంతో సత్కరించారు.




### న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా
# తులసీరామ్ యాదవ్

**పులివెందుల మార్చి 10 సూర్య న్యూస్:** పులివెందల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా వి.తులసీరామ్ యాదవ్ను న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు, ఉపాధ్యక్షుడిగా ఏ. ప్రతాప్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా వీ.కిషోర్ రెడ్డి, కోశాధికారిగా ఎన్.లక్ష్మీ నరసింహులు, జాయింట్ సెక్రటరీగా ఎస్. శశిరేఖను, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.



# పరీక్షల మధ్య విరామం సన్నద్ధతకు సమయం

**నంద్యాల మార్చి10 సూర్య న్యూస్** వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది విద్యార్థులకు ఒత్తిడి పెరగడం సాధారణం. పదో తరగతి విద్యార్థుల విషయంలో అది కాస్త ఎక్కువ రాత్రి పగలు కష్టపడి చదివినంత గుర్తుపెట్టుకుని పరీక్ష రోజు బాగా రాయాలని ఆలోచనతో ఉంటారు. ఈ క్రమంలో కొన్ని అంశాలు మర్చిపోతూ ఉంటారు. దీంతో ఆశించిన మార్కులు రాక నిరాశకు గురవుతారు. విద్యా వ్యవస్థను ప్రక్షణం చేయడానికి సిద్ధమైన కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులకు అంతర్మథనాన్ని గమనించింది. ప్రణాళిక రూపొందించి మార్చి 17 నుంచి 31 వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్లో విడుదల చేసింది. పరీక్షకు మధ్యలో ఒకరోజు సెలవు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఇలా చేయడం వల్ల ఉత్తీర్ణత శాతం పెంపుతో పాటు వారిలో ఒత్తిడి తగ్గించడానికి ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు చెపుతున్నారు. గతంలో 10వ తరగతి పరీక్షలు షెడ్యూల్లో పండుగలు వారాంతాలు మాత్రమే సిలువలు ఉండేవి. గతంలో నిర్వహించే పరీక్షల షెడ్యూల్ వల్ల విద్యార్థులు ఒత్తిడి గురయ్యేవారు. ఇదిలా ఉంటే కొన్నేళ్ల నుంచి పాఠ్యాంశాలకు రెండు పేపర్ల విధానాన్ని తొలగించి ఒక పేపర్ మాత్రమే రూపొందించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల పరీక్ష వేల సన్నద్ధనకు విద్యార్థుల సమయం సరిపోక కొందరు ఆందోళన అవుతున్నారు. ఆశించిన స్థాయిలో మార్పులు సాధించ లేకపోతు న్నారు. పది పరీక్ష నిర్వాహనకు ఒక్కరోజు విరామం రావడం కలిసొచ్చే అంశం. దూర ప్రాంత విద్యార్థుల కేంద్రాల నుంచి ఇంటికి చేరుకోవడం మరుసటి రోజు పరీక్ష గురించి భయపడకుండా ఉండటంతో వారిలో ఒత్తిడి తగ్గుతుంది. దీనివల్ల విద్యార్థులు ఉత్తీర్ శాతం పెరిగే అవకాశం ఉంది అని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య తెలిపారు.



సూర్య

మంగళవారం 11 మార్చి, 2025

## విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన ఈనెల 12వ తేదీన
# జిల్లా కలెక్టరేట్ వద్ద వైఎస్ఆర్‌సీపీ యువత పోరు

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 10 సూర్య న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు,



కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వర రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వంలో మోసపో తున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుంది.ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు యువత పోరు బాటగా విద్యార్థులతో కలిసి విజయవాడ కలెక్టరేట్ చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్ర అందజేస్తాం.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం,రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు.వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు.ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి.యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, కార్మిక విభాగ అధ్యక్షులు గంగోలు వినోద్, ప్రచారం విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, బిఎస్ఎన్ఎల్ రామారావు, న్యాయవాది శివరాత్రి పృధ్వి, మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, గౌరవరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఏ. కిషోర్, అంగన్వాడి సంఘ మహిళా అధ్యక్షురాలు దారావత్తు శ్యామల, నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు బాబురావు, దార్ల ప్రసన్నకుమార్, జివాజీ నరసింహారావు, బండి రాజు, యమ్.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో రోడ్ల ఏర్పాటుకు
# స్థానికులతో విచారణ

### మంత్రాలయానికి విచ్చేసిన నారా లోకేష్ ను కలిసి ఆలూరు అభివృద్ధిపై ఇచ్చిన వినతికి స్పందిస్తూ విచారణకు ఆదేశాలు

**ఆలూరు రూరల్ మార్చి 10 సూర్య న్యూస్:** ఈనెల 1వ తేదీన మంత్రాలయంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆలూరు సర్పంచ్ అరుణాదేవి మరియు జిల్లా అధికార



ఫైల్ ఫోటో



ప్రతినిధి బెంగళూరు కిషోర్ లో కలిసి నారా లోకేష్ కు స్థానికంగా ఉన్న రోడ్లు మరియు కాలువల పరిస్థితి పై విన్నవించారు. దీనికి స్పందించి సోమవారం ఆలూరు అభివృద్ధి కొరకు మరియు ఆలూరులో రోడ్లు కాలువల నిర్మాణాల కోసం విచారణకు ఆదేశాలు పంపారని జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ తెలిపారు. సోమవారం ఆయన ఆలూరులోని బళ్లారి రోడ్డు నుంచి ఎస్ డబ్ల్యూ పిసి షర్టు దగ్గరకు రోడ్డు, గుంతకల్లు రంజిత్ ఇంటి నుండి జయలక్ష్మి ఇంటి వరకు రోడ్డు మరియు కాలువలు, గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద రోడ్డు, పూర్వాకిలి దగ్గర రోడ్డు మరియు కాలువలు, చెన్నకేశవ స్వామి గుడి నుండి ములుగువల్లి రోడ్డు వరకు రహదారి, బీసీ , ఎస్సీ,స్మశాన వాటిక వద్ద రహదారి తో పాటు వివిధ రహదారుల వద్ద పర్యటించే స్థానికులతో కలిసి నారా లోకేష్ ఆదేశాల పేరుకు వచ్చిన ఎంక్వైరీ అధికారికి స్థానికులతో కలిసి సమస్యల పరిష్కారం చేయటం కోసం వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి సందర్భంగా
# విశేష పూజలు

**పామిడి మార్చి 10 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం సోమవారం పాల్గొన్న మాసం అమలక ఏకాదశి సందర్భంగా వినాయక





విగ్రహానికి నవగ్రహాలకు ప్రసన్న పార్వతి భోగేశ్వర స్వామికి విశేష పూజలు చేసారు అనంతరం ప్రధాన అర్చకుడు రాము స్వామి పలు పూజారులు మాట్లాడుతూ అమలక ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటే జీవితంలో ఎన్ని కష్టాలు ఉన్నా భగవంతుని నామస్మరణ లో ఉంటే కష్టాలు మంచి జరగడానికి సువర్ణ అవకాశంగా ఏకాదశి రోజు ఇక్కడ ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం దర్శించుకుంటారు. శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ప్రసిద్ధిగాంచినది స్వామివారిని తమిళనాడు కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తాదులు భారీ ఎత్తున తరలివస్తుండటం విశేషమని అర్చకులు తెలియజేశారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధి కార్మికుల బిల్లులు చెల్లించాలి

### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**ఆలూరు (రూరల్) మార్చి10 సూర్య న్యూస్:** పెండింగ్ లో ఉన్న ఉపాధి కార్మికుల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆలూరు గ్రామ సచివాలయం ముందు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.హనుమంతు మండల నాయకులు నాగరాజ్ వీరేష్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయం నందు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పని తప్ప మరో పని లేదని, పనులు లేక కొంతమంది దూరప్రాంతాలకు వలస వెళుతున్నారని, అయితే వలస వెళ్లలేని కుటుంబాలు గ్రామంలోనే ఉంటూ ఉపాధి హామీ పనులు చేసుకుంటున్నారని, అలాంటివారికి ప్రభుత్వం ఉపాధి పనులకు వెళ్ళండి అని పనులు పెడుతున్నామని చెబుతూ వారికి పది వారాలైనా ఉపాధి పని చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వటంలో విఫలమవుతున్నారని మండిపడ్డారు.



ఇలాంటి తరుణంలో రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలకు నెలలు గడుస్తున్న వేతనాలు రాకపోతే వాళ్ల కుటుంబ జీవనం దుర్భరంగా మారుతుందని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలని వంద రోజుల పని దినాలు పూర్తి అయిన వారికి తిరిగి ఉపాధి పనులను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, వేసవిని దృష్టిలో ఉంచుకొని టెంట్లో మంచినీటి సరఫరా చేయాలని, అలాగే ఉపాధి హామీ పనులలో రాజకీయ జోక్యం ఉండకూడదు అని అడిగిన వారందరికీ జాబ్ కార్డులను ఇచ్చి పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయితీ కార్యదర్శి అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం నాగరాజు ఈరన్న నరసింహా నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ తప్పుతున్న ఏపీఓఎస్ఎస్

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి10 సూర్య న్యూస్** విజయవాడ చదువులను మధ్య లో మానివేసిన విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల విద్యను ప్రోత్సహించటానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా ఏటా ఓపెన్ టెన్త్ , ఓపెన్ ఇంటర్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది.ఈ సంవత్సరం మార్చి 3 నుండి సుమారు మార్చి 15 వరకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి.ఓపెన్ టెన్త్ పరీక్షలు మార్చి 17 నుండి ప్రారంభం కాబోతున్నాయి. ప్రస్తుతం ఓపెన్ ఇంటర్ పరీక్షలలో జరుగుతున్న పరిణామాలు చూస్తే ఆపాస్(ఏపి.పి.ఓ.యస్.యస్) అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల నలుగురు నోళ్ళలో నానుతూ అపాసు పాలౌతున్నట్లుగా తెలుస్తోంది.దీనికి ప్రధాన కారణం ఏఐ కోఆర్డినేటర్ లని కూడా తెలిసి,పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ అధికారులుగా సంబంధిత పరీక్షల విభాగానికి చెందిన జిల్లా,రాష్ట్ర ఉన్నతాధికారులే వారికి ఆమోద ముద్ర ప్రకారం విధులను కేటాయించుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఓపెన్ ఇంటర్ పరీక్షల కోసం వస్తున్న విద్యార్థులను సైతం ఇబ్బందులకు గురి చేసేలా జిల్లా కి సంబంధం లేని వారిని సైతం సుదూర ప్రాంతాల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసారనే చెప్పుకోవచ్చు.ఇదేకాకుండా విద్యార్థుల వద్ద అధిక ఫీజులను సైతం వసూలు చేసారనిపలువురు తెలియజేస్తున్నారు. అధికారులు సందడిలో సడేమియా గా వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారనే విషయం బహిరంగ రహస్యమే.ఈ తంతు అందరికి తెలిసిన, గుట్టు బహిర్గతం కావడంతో మా దృష్టికి ఇప్పుడే తెలిసినట్లుగా చెప్పుకుంటూ సంబంధిత అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.ఉన్నతాధికారులు కూడా ఏమి తెలియనట్లు మేము సమాచారం తెప్పించుకుంటున్నామని తెలియజేయడం పలువురు ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ఈ తంతు విమర్శలు ఏపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వరకు చేరకుండా కొందరు అధికారులు జాగ్రత్త వహిస్తున్నారు.ఇప్పటికైన ప్రభుత్వం మేలుకొని దీని వెనుకాల దాగి ఉన్న గండికోట రహస్యం ఏమిటో పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వ ప్రవేశపెట్టిన పడితే
# కర్నూలు జిల్లాకు మొండి చేయి

### - మండల సిపిఐ నాయకులు

**హొళగుంద మార్చి 10 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ నందు కర్నూలు జిల్లాకు తీవ్రని అన్యాయం చేస్తూ మొండి చెయ్యి చూపారని మండల సిపిఐ కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తూ తాసిల్దారు నిజాముద్దీన్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపె ట్టిన బడ్జెట్ నందు కర్నూలు జిల్లా కు అన్యాయం చేశారని జిల్లాలోని పశ్చిమ




ప్రాంతం ఇప్పటికే కరువు కాటకాలకు నిలయంగా మారిందని, ఈ ప్రాంతాలలో తిరిగి సక్సెస్ సేవలు చేయాలంటే తప్పకుండా ఇక్కడ వేదవతి,గుండ్రేవుల, ఆర్డిఎస్, నగరడోన రిజర్వాయర్లను నిర్మించి ఇక్కడి రైతులకు ప్రజలకు తాగు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని అయితే బడ్జెట్లో మాత్రం వీటికి ఎలాంటి కేటాయింపులు చేయకుండా జిల్లాకు మొండి చేయి చూపటంపై కూటమి ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అసలు కర్నూలు జిల్లాలో ఎక్కడా కూడా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు చేయలేదని ఇలా చేస్తే సాగునీటి ప్రాజెక్టుల మను కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. నీతి ఆయోగ్ చేయించిన సోషల్ ఎకనామిక్ సర్వేలో పేదరికంలో రాష్ట్రంలో అడుగున ఉన్న జిల్లాగా ఉమ్మడి కర్నూలు జిల్లా నమోదు కావటం అయినా ఈ జిల్లాకు బడ్జెట్లో ప్రాధాన్యత లేకపోవడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాపై సవతి చూపు చూస్తుందని యద్దేవ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించే వేదవతి గుండ్రేవుల రిజర్వాయర్ ఆర్డిఎస్ కుడి కాలువలకు భారీగా నిధులు కేటాయింపు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ కృష్ణయ్య, వెంకన్న, సలాం సాబ్,ఇనాయత్, మల్లయ్య రాము ఏఐటీయూసీ రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే కి ఘన నివాళులు

**జగ్గయ్యపేట మార్చి10 సూర్య న్యూస్** టీడీపీ ఆధ్వర్యంలో మహిళా విద్య చైతన్య దీప్తి సావిత్రి భాయి పూలే 193వ వర్ధంతి సందర్భంగా కమల థియేటర్ సెంటర్లో ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో ,సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సంద ర్భంగా టీడీపీ నాయ కులు మాట్లాడుతూ భారతదేశం సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య నిషేధించబడిన కాలంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తన భర్త మహాత్మా జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడిచి,నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేందర్ రావు, కౌన్సిలర్స్ ,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం

### ఎంపీడీవో రాజు కు వినతి పత్రం అందించిన కార్యదర్శులు

**ఆలమూరు మార్చి 10సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీలో పని ఒత్తిడి బాగా పెరిగి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని వాటి నుంచి పని భారం తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు



సోమవారం ఆలమూరు మండల ఎంపీడీవో ఏ. రాజుకు వినతి పత్రం అందజేశారు. మండల పం చాయతీ కార్యదర్శుల అసోసి యేషన్ అధ్యక్షురాలు వి వేణు ఆధ్వర్యంలో పంచాయతీ కార్య దర్శులు ఎంపీడీవోకు వింత పత్రం అందించారు. అనేక రకాల సర్వేలు తోపాటు గ్రామాలలో పలు కార్యక్రమాలు పూర్తి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకు అప్పగించడం వల్ల పని ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయి అనేక మందికి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడానికి తమకు ఇబ్బందిగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో సర్వేలు ఇతర కార్యక్రమాలు తమపై పెట్టడం వల్ల కనీస సెలవు దినాలు కూడా ఉపయోగించుకోలేక పని ఒత్తిడి పెరిగిపోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని వారు అన్నారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులను గుర్తించి పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు...
# పరిష్కారం కావాలి : సిఐటియు

**ధర్మవరం మార్చి 10 సూర్య న్యూస్ :** ధర్మవరం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు ఆఫీస్ వద్ద నుంచి ధర్మవరం ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్డీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ. కో కన్వీనర్ టి.అయూబ్ ఖాన్. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి డి. చంద్రకళ మాట్లాడుతూధర్మవరం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం కోసం అనేక పర్యాయాలు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది, అనేక రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సమస్యలను మా పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని. కనీస వేతనం అమలు చేస్తామని. ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తిస్తామని మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా జీవోలు విడుదల చేస్తామని గ్రాట్యూటి పెంచుతామని. గత ప్రభుత్వం ఒక లక్ష 20 వేల రూపాయలు అమలు చేస్తామని చెప్పడం జరిగినదని కానీ ఈ ప్రభుత్వం ఉన్న లక్ష ఇరవై వేల రూపాయలను కేవలం లక్ష రూపాయలకు తగ్గించడం







జరిగిందని ఈ విధంగా అమలు చేస్తే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కార్మికులకు ఏ విధంగా న్యాయం చేయగలరని వారు ఆందోళన వ్యక్తం చేయడం జరిగినది. అదేవిధంగా సుప్రీంకోర్టు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని చెప్తే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు కానీ ప్రభుత్వాలు కార్మికుల పైన విపరీతమైన పని భారం పెంచుతున్నారు.పేరుకు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులను చెప్పి వేతనాలు మాత్రం అతి తక్కువ ఇస్తున్నారని ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని దాదాపుగా మూడు సంవత్సరాలుగా టి.ఏ బిల్లులు. సి.బి ఈవెంట్స్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని మెనూ చార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్ ఇవ్వాలని ఇంటి అద్దెలను పెంచాలని అంగనవాడి వ్యవస్థకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు పెంచాలని కార్మికులకు పని భారం తగ్గించాలని తదితర డిమాండ్లను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు ఆర్ డి ఓ కి తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు పోతక్క,దీన.సునిత. ఫాతిమా, చింతమ్మ, అరుణ, లక్ష్మీదేవి,గోవిందమ్మ, వేదవతి, గంగ రత్న చిట్టెమ్మ సరస్వతి ప్రాజెక్టు పరిధిలోని వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నాగార్జున సాగర్ ఎడమకాలువ 3వ జోన్ కు వెంటనే సాగర్ జలాలను

# తెలంగాణ నుంచి విడుదల చేయించాలి

**ఆయకట్టులో సాగుచేసిన 2.36 లక్షల ఎకరాల ఆరుతడి పంటలను రక్షించాలి**

**అసెంబ్లీలో వెల్లడించిన గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**

**విజయవాడ మార్చి 10 సూర్య న్యూస్** ఉమ్మడి కృష్ణా జిల్లాలో గన్నవరం, నూజివీడు, తిరువూరు, మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో నాగార్జున సాగర్ ఎడమకాలువ 3వ




జోన్ లో రైతులు ఈ సంవత్సరం 2.36 లక్షల ఎకరాల్లో పత్తి, మిర్చి, పొగాకు, జొన్న, మామిడి తదితర ఆరుతడి పంటలను సాగుచేయటం జరిగిందని, వీటిని రక్షించడానికి వెంటనే సాగర్ జలాలను తెలంగాణ నుంచి విడుదల చేయించాలని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం అసెంబ్లీ లో ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమకాలువకు మొత్తం 32 టి.ఎం.సి లు విడుదల చెయ్యాల్సి ఉండగా ఇప్పటివరకూ పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం అరకొరగా 18 టి.ఎం.సి లు మాత్రమే విడుదల చేసిందని దీనివలన ఆరుతడి పంటలకు సక్రమంగా నీరు అందక రైతులు నానా ఇబ్బందులు పడుచున్నారని ఆయకట్టులోని మెట్ట ప్రాంతంలో, చెరువుల్లో నీరు లేకపోవడం వల్ల గ్రామాల్లో భూగర్భ జలాలు రోజు రోజుకూ అడుగంటిపోతున్నాయని ఈ ఆరుతడి పంటలను రక్షించడానికి 3వ జోన్ కు 2,000 క్యూసెక్కులు నిరాటకంగా ఏప్రిల్ 15 వరకు తెలంగాణ నుంచి సాగర్ జలాలను విడుదల చేయించి సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇంకా ఆంధ్రప్రదేశ్ వాటా కింద 13 టి.ఎం.సి లు సాగర్ నీరు డ్యామ్ లో అందుబాటులో ఉన్నాయని గన్నవరం నియోజకవర్గంలో 3వ జోన్ లో బాపులపాడు, మాచవరం మేజర్ల కింద, కేసరపల్లి మైనర్ కింద బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లో 30 వేల ఎకరాల ఆయకట్టులో ఈ ఆరుతడి పంటలు ఉన్నాయని తెలిపారు. ఈ దిగువ ప్రాంతంలో కొంత ఆయకట్టులో తన సొంత నిధులు కోటి రూపాయలు వెచ్చించి పోలవరం కుడికాలువ నుంచి మోటార్ల ద్వారా గోదావరి జలాలను అందించానని తెలిపారు. అట్లాగే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ప్రకారం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాల్సి ఉండగా గత వైసీపీ ప్రభుత్వం మూర్ఖత్వంగా విశాఖపట్టణంలో ఏర్పాటు చెయ్యటానికి నిర్ణయించిందని మండిపడ్డారు. అవకాశం ఉంటే కె.ఆర్.ఎమ్.బి ప్రధాన కార్యాలయాన్ని రైల్ రోడ్డు విమాన కనెక్టివిటీ ఉండి, అమరావతిలో అంతర్భాగంగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

# హరీష్ కుమార్ మాట అదుపులో పెట్టుకో..

**ధర్మవరం మార్చి 10 సూర్య న్యూస్** పట్టణం లో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ వహరీష్ కుమార్ మాట అదుపులో





పెట్టుకోవాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు.సోమవారం సాయి ఆరామం లో వేమయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 3తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కొన్ని పత్రికలలో కథనాలు వచ్చాయని చెడ్డ పేరు వచ్చే వ్యక్తులను దగ్గర పెట్టుకోవద్దని సలహా ఇచ్చాడన్నారు. మార్చి 4వ తేదీ అడవి బ్రాహ్మణి పల్లి తండాలో రామకృష్ణ పర్యటించగా తాండలోని గిరిజనుల భూములను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అనుచరుల పేర్లతో పాసుబుక్కులను చేయించుకున్నాడన్నారు. గిరిజనులు దరఖాస్తు చేసుకున్న పత్రాలను రోడ్లపై విసిరి వేయడం జరిగిందన్నారు. విజయవాడలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు వాట్సప్ లో సమాచారం పంపగా, తక్షణం జరిపి జరిపినందుకు సిపిఐ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.గిరిజనుల భూములపై ఆదినారాయణ అనుచరులు బ్యాంకులలో లోన్లు తీసుకోవడం జరిగిందన్నారు. ముదిగుబ్బ మండలం రాళ్ల అనంతపురం చెందిన క్రషర్ యజమాని లక్ష్మీనారాయణ ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారని, తాము చెప్పిన చోటే కంకర కొనాలని సైట్ ఇంజనీర్లులను బెదిరించాడన్నారు. ఆదినారాయణ యాదవ్, లక్ష్మీనారాయణ మూడువేల కోట్లు ఆపే యత్నం ఎవరు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నామన్నారు. అడవి బ్రాహ్మణపల్లి తండా యోగివేమన జలాశయం నిర్మాణంలో భూములు గిరిజనలు గ్రామానికి చుట్టుపక్కల ఉన్న గుట్టలు మిగులు భూముల్ని చదును చేసుకుని సాగు చేసుకుంటున్నారని, మూడు దశాబ్దాలుగా వాటి పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. గిరిజనులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆదినారాయణ యాదవ్ ఆ భూముల్లో చాలా వరకు తన కుటుంబ సభ్యులు ,బంధువుల పేర్లతో ఆన్లైన్లో ఎక్కించుకోవడం జరిగిందన్నారు. ధర్మవరంలో చేనేత కార్మికులు బిసి ఎమ్మెల్యే సత్య కుమార్ కు ఓట్లు వేయడం జరిగిందని, చేనేత కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ధర్మవరంలో చేనేత కార్మికులు ఇబ్బందులను కూటమిలో ఉన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు తెలపగా, ఆయన చేనేత కార్మికుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో పదివేల మందిలో ఎవరి వసూళ్ల మామూలుగా గుర్తు రావడం లేదా హరీష్ అన్నారు. ధర్మవరంలో వ్యాపారస్తులను హరీష్ కుమార్ బెదిరింపులకు గురిచేస్తున్నాడన్నారు. సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలబడుతుందని, గిరిజన తాండవాసులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ధర్మవరం నియోజకవర్గం మధు, పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, పెనుగొండ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు, పుట్టపర్తి పట్టణ కార్యదర్శి వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మహిళా సమైక్య జిల్లా నాయకులు జయలక్ష్మి, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, నల్లమడ మండల కార్యదర్శి రమణ, ధర్మవరం పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని

# వైసీపీ పార్టీ ధర్నా

**విడవలూరు మార్చి 10 సూర్య న్యూస్** కోవూరు నియెజకవర్గం విడవలూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంకమ్మ గుడి నుండి



తాసిల్దార్ కార్యలయం వరకు అన్నదాతకు అండ వైయస్సార్ జెండా కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా తాసిల్దార్ కి వినతి పత్రం అంద చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాయమాటలు చెప్పిఅధికారంలోకి వచ్చిందని అన్నారు.ఈ జిల్లాలోఇద్దరు మంత్రులు ఉన్నారు ఒక సారి ఆలోచించండి మా నియెజక వర్గంలో డెల్టా ప్రాంతమైన ఐదు మండలాలు ఉన్నాయి రైతులకి పంట చేతికి వచ్చే సమయానికి మద్దతు దర లేకుండా పోయింది ఇప్పటి కైన జిల్లా అదికారులకు సుచనలు సలహాలు ఇచ్చి రైస్ మిల్లర్స్ రెవెన్యూ అదికారులు వ్యవసాయ అదికారులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు దర కల్పించాలని కోరారు.ఈ ప్రభుత్వం ఎర్పడి 10 నెలలు కావస్తుంది ఇంత వరకు రైతులను పట్టించుకోలేదు అదే వైసీపీ ప్రభుత్వం 2019 అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే ప్రతి ఒక్క రైతు ఖాత ల్లోకి 13500 వందల రూపాయల నగదును జమ చేశారని అన్నారు ఒక సారి ఆలోచించండి రైతులు పట్ల ఏ ప్రభుత్వం ఉంటుందో మీరె తెలుసుకోవాలని అన్నారు.

# ఎమ్మెల్యే పార్ధసారథి అసెంబ్లీలో మతపరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

**ఎమ్హెచ్పిఎస్ ఫౌండర్ ఏ నూర్ అహ్మద్**

**ఆదోని మార్చి10 సూర్య న్యూస్ :** ఎం హెచ్ పి ఎస్ ఫౌండర్ నూర్ అహ్మద్, తన ఆఫీసులో పత్రిక ముఖంగా రాయచోటిలో జరిగినటువంటి అనవసర గొడవలకు స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్లో ఎన్నడు లేని విధంగా రాయచోటిలో మత ఘర్షణలు జరగడం అనేది చాలా బాధాకరం అని,గాయపడిన ప్రతి ఒక్కరికి యావత్ హిందూ ముస్లిం క్రైస్తవ సోదరులు సానుభూతి తెలియజేస్తున్నారు అని ఇలాంటి అనవసర గొడవలు జరగడాన్ని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు అని,సాధారణ పరిస్థితులు నెలకొనాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు అని అన్నారు .పండుగల పూట ఇరు వర్గాలు సంయమనంతో పాటించాల్సిన అవసరాన్ని, ఇరువర్గాలు అన్నదమ్ముల్లా కలిసి పండుగ జరుపుకోవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా ఈ ఘర్షణ తెలియజేస్తుంది అని అన్నారు . అల్లరి మూఖలు కొందరు వ్యక్తుల మధ్య ఘర్షణ తప్ప మతాల మధ్య ఘర్షణగా భావించరాదని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది అని, ప్రతి చోట శాంతిని కాపాడాలని రాయచోటి ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఎంహెచ్పీఎస్ విజ్ఞప్తి చేస్తుంది అని తెలియజేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.అని నిందితులు ఎవరైనా ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు పాలనలో ఖచ్చితంగా శిక్షింపబడుతారు అని,. అందులో ఎలాంటి సందేహానిక తావు లేదు అని కానీ ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి అసెంబ్లీలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూడా ఉత్తరాది నిరక్షరాస్య,మూర?త్వం కలగలిసిన రాజకీయాలు చేసే విధంగా మాట్లాడడం చాలా బాధాకరం. ఆయనకు అభివృద్ధి రాజకీయ అవసరం లేకుంటే తన వృత్తి, వ్యాపారం లోకి తిరిగి వెళ్లవచ్చుఅని అంతేతప్ప అడ్డగోలుగా విభజింపబడి, గత ప్రభుత్వంలో అప్పల కుప్పగా మారి,గాయపడి, ప్రత్యేక హోదా లేక నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ఆంధ్రప్రదేశ్



ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాల్సిన భాద్యత బిజెపి ఎమ్మెల్యే రాష్ట్రంలో అసంబద్ధమైన మత రాజకీయాలు చేయాలనుకునేలా ప్రసంగం చేయటం బాధ్యతారాహిత్యం తప్పు మరొకటి కాదు అని అసెంబ్లీలో ఎన్నోసార్లు మాట్లాడి ఆదోని నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాని ఎమ్మెల్యే పార్ధసారథి ఆదోని అభివృద్ధిని పక్కనపెట్టి, రాష్ట్ర రాజకీయాల్లో దూకడము వింతగా ఉంది అని అన్నారు .ఆదోని ప్రజలకు ఏమాత్రం పరిచయం లేని,దిక్కుమొక్కు తెలియని మిమ్మల్ని డాక్టర్, విద్యావంతుడు, గత పాలకుల చేతిలో దోపిడికి గురైన ఆదోనికి మేలు చేస్తాడని ఎన్నో ఆశలతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆదోని ప్రజలకు మీరిచ్చే బహుమతి ఇదేనా ఎమ్మెల్యే పార్ధసారథిని పత్రిక ముఖంగా ప్రశ్నించారు. ఇలాంటి ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు అదుపు చేయలేకపోతే ఆంధ్ర ప్రదేశ్ మరో 40 ఏళ్ళు వెనక్కి వెళ్లటం ఖాయం అభిప్రాయపడ్డారు .అల్లర్లు జరగవు,జరిపిస్తారు అనేది ఎవరు కాదని లేని సత్యం. రాయచోటిలో అల్లర్లను జరిపిన వారు ముస్లిమైనా హిందువైనా కఠినాతి కఠినంగా శిక్షించాలి తప్ప ఈ మత విద్వేష జ్వాలలో తమ రాజకీయ రొట్టెను కాల్చుకోవాలి అనుకోవడం అమానుషం తరచూ మత ఘర్షణ జరిగే ఉత్తరాది రాష్ట్రాలలో అభివృద్ధి రాజకీయలు కాక కేవలం మత రాజకీయాలే నడుస్తుంటాయి అని అన్నారు.అందుకే అక్కడ అభివృద్ధికి చోటు తక్కువ ఈ కారణం చేత పనులు లేక అక్కడ నుంచి బతకడానికి ప్రజలు ఎక్కడెక్కడో కూలీలకు వెళుతూ ఉంటారు అని చెప్పుకొచ్చారు .మరి ఇలాంటి పరిస్థితులు వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఇలాగే బతకడానికి దేశాటన చేయలేమో అనేది ఎప్పుడు బడా నాయకుడు అయిపోవాలా అని తహతహలాడుతున్న ఎమ్మెల్యే పార్ధసారథి చెప్పాలి అని ప్రశ్నించారు . ఒక పెద్దన్న పాత్ర పోషించవలసిన ఎమ్మెల్యే,మతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం తన పదవికి ద్రోహం చేయడమే!అని ఆయన ఇదే వైఖరి కొనసాగిస్తే ప్రజాస్వామ్యంలో ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పి పక్కా గ రాజకీయ సన్యాసం తీసుకునే లాగా చేయడం తథ్యం. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు ఎంతో గొప్పగా అభివృద్ధి చెందాయంటే అందుకు మతసామరస్యం, కులమత రహితంగా అందరు అన్నదమ్ముల్లా బతకడమే కీలక రహస్యమని పార్ధసారథి లాంటి ఎమ్మెల్యేలు తెలుసుకుంటే మన రాష్ట్రానికి క్షేమకరమని అభిప్రాయపడ్డారు.

# యువతపోరు పోస్టర్ల ఆవిష్కరణ

**జగ్గయ్యపేట మార్చి10 సూర్య న్యూస్ :** విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యం యువత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా



వైసీపీ నియోజక వర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కా ర్యా లయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం పోస్టర్లు ఆవిష్క రించారు.తన్నీరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుందన్నారు.ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు యువత పోరు బాటగా విద్యార్థులతో కలిసి విజయవాడ కలెక్టరేట్ చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్ర అందజేస్తామని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని తన్నీరు అన్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు..వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, కార్మిక విభాగ అధ్యక్షులు గంగోలు వినోద్, ప్రచారం విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, బిఎస్ఎన్ఎల్ రామారావు, న్యాయవాది శివరాత్రి పృధ్వి, మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, గౌరవరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఏ కిషోర్, అంగన్వాడి సంఘ మహిళా అధ్యక్షురాలు దారావత్తు శ్యామల, నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు బాబురావు, దార్ల ప్రసన్నకుమార్, జివాజీ నరసింహారావు, బండి రాజు, యమ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం

**రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న వైనం**

**మణుగూరు మార్చి 10 సూర్య న్యూస్:** అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోమవారం తెల్లవారుజామున మండల పరిధిలోని సాంబాయిగూడెం గోదావరి



పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. సమాచారం అందుకున్న సిఐ సతీష్ కుమార్ తన సిబ్బందితో వెళ్ళగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకొని మణుగూరు స్టేషన్ కు తరలించి వాటిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సిఐ ప్రకటనలో తెలిపారు. మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లను హెచ్చరించారు.

### సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు..

# కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 10 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సారా నిర్మూలనకు ప్రభుత్వం నవోదయం 2.0" పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ మేరకు నంద్యాల



జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని ఈ ప్రాంతాల నుండి అక్రమ రవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటు సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని వీటన్నింటినీ నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సారా తయారు చేసే వ్యక్తులు కచ్చితంగా పునరావాసం కల్పించాలని కోరుతారని ఇందుకు సంబంధించి డిఆర్డిఎ, డ్వామా అధికారులు పునరావాస కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సారా తయారు చేసే వ్యక్తుల జీవన ప్రమాణాలకు, స్వయం ఉపాధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసే వ్యక్తులు, తరలించే వారు, విక్రయించే వారిని గుర్తించి వివరాలు సేకరించేందుకు గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ అటవీ ఎక్సైజ్ అధికారులతో పాటు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీల ద్వారా సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన వారిపై బైండోవర్ నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా నవోదయం 2.0 పోస్టర్ ను కలెక్టర్, జెసిలు ఆవిష్కరించారు.

# ఆదుకుంటానని చెప్పి, అక్రమ అరెస్టులకు పాల్పడడం సిగ్గుచేటు

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున**

**రాయదుర్గం మార్చి 10 సూర్య న్యూస్** ఎన్నికలకు ముందు మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలు ఏదైతే 26 వేల రూపాయల వేతనం పెంచాలని అడుగుతున్నారో ఆ వేతనం పెంచే బాధ్యత మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పినటువంటి ఈ ప్రభుత్వం, ఇందుకు విరుద్ధంగా నిన్నటి రోజున ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని చలో విజయవాడ కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడి వర్కర్లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, అక్రమ నిర్బంధాలు చేపట్టడం, హౌస్ అరెస్ట్ చేయడం దేనికి సంకేతమో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా రాయదుర్గం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్లతో కలిసి రాయదుర్గం ఎమ్మార్వో కార్యాలయం వద్ద దాదాపు గంట పాటు బైఠాయించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీలను తీవ్రంగ క్షోభకు గురిచేతోందని మా కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో



తొక్కుతూ, వారి హక్కులను అడగడం కోసం విజయవాడకు వస్తే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, హౌస్ అరెస్టులు చేయించడంలో ఇక జగన్ ప్రభుత్వానికి మీ ప్రభుత్వానికి తేడా ఏముందని ప్రశ్నించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని యూనియన్ పిలిపిస్తే ప్రభుత్వం మాత్రం సెక్టర్ మీటింగులు పెట్టుకోమనుజు ధర్నాకార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రాట్యూటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించాలని, సంక్షేమ పథకాలను అంగన్వాడి వర్కర్లకు కూడా అమలు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని, అన్ని యాప్ లను కలిపి ఒకే యాప్ గా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి పై సమస్యలపై సమరస్యంగా యూనియన్ నాయకత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి చొరోచూపాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసి మా అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు రాజీలేని పోరాటాలను నిర్వహించేందుకు సంసిద్ధం కావాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్లు చేస్తున్న ధర్నాకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ నాగరాజు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఏం మల్లికార్జునలు తమ సంపూర్ణ మద్దతు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ, సెక్టర్ లీడర్లు చంద్రకళ, కృష్ణవేణి, మెహ్రూన్, రుద్రమ్మ, మల్లక్క, రాధిక, శోభ, ఉల్లిగమ్మ, అనురాధ, రుద్రమ్మ, రూప, లలిత మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

సూర్య



# పిహెచ్‌సిలో మాతృత్వ అభయాన్

### బాలింతలు గర్భవతులు పోషక ఆహారాలపై తగు జాగ్రత్తలు పాటించాలి

### ప్రతి నెల వైద్య పరీక్షలు తప్పనిసరి

**ఉదయగిరి మార్చి 10 సూర్య న్యూస్** ఉదయగిరి మండలంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ నందు సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమం





నిర్వహించారు . ఇందులో భాగంగా గండిపాలెం పి హెచ్ సి పరిధిలోని గర్భవతులకు బీపీ, షుగర్, హెచ్‌బి, మూత్ర పరీక్షలు, హెచ్‌ఐవి, హెచ్‌బిఎస్, బరువులు, ఎత్తు తనిఖీ చేసి ఉచితంగా కాల్షియం, బి కాంప్లెక్స్, ఐరన్, ఫోలిక్ మాత్రలు అందజేశారు. అలాగే ప్రతి నెల వైద్యునిచే తనిఖీ చేయించుకోవాలని, గుడ్లు, పాలు, కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, రాగి మాల్ట్, మునగాకు, వంటి మంచి పౌష్టికహారం తీసుకోవాలని, ఏ ఒక్క గర్భిణీ రక్తహీనతతో బాధ పడకూడదని సూచించారు. ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని, ఏ బిడ్డా మరణించడానికై జన్మించరాదని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు ఆహార ప్యాకెట్లను అప్పసముద్రం హెల్త్ అసిస్టెంట్ ఎండి మన్సూర్ అలీ మరియు స్నేహితులు వారికి అందజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఠాగూర్, గండిపాలెం సి హెచ్ ఓ శివకుమారి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయ్ వర్ధంతి వేడుకలు

**చింతలపూడి మార్చి 10 సూర్య న్యూస్** చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి



గ్రామంలో చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మరియు సంఘ సంస్కర్తగా చేసిన సేవ ఆ ఘనత ఒక్క సావిత్రిబాయి పూలే కే దక్కుతుందని ,నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆవిడ చేసిన సేవలను భూషణం కొనియాడారు.ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ 1848లో పూణేలో బాలికల కోసం పాఠశాలను సావిత్రిబాయి పూలే ప్రారంభించారనీ,ఒక సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా పేరు పొందారనీ, బాలికల విద్య కోసం ఎంతగానో పని చేసారని కుల వివక్షతను నిర్మూలించడానికి కృషి చేసారని కాబట్టి ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి చెందాలని అనీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి బోడ సాగర్, దేశవరం గ్రామ టిడిపి నాయకులు కందికొండ రాజు,గ్రామ టీడీపి నాయకులు ముళ్ళగిరి శేఖర్ ,పీక నాగేంద్ర, కర్రి అన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# తడిపొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### ఐవిఆర్ఎస్ కు 65 గ్రామ పంచాయతీలు ఎంపిక : డిఎల్పీవో రాజు


**ఆలమూరు మార్చి 10 సూర్య న్యూస్ :** గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చెడిపొడి చెత్త సేకరణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని రామచంద్రపురం ఇన్చార్జ్ డివిజనల్



పంచాయతీ అధికారి ఏ రాజు సూచించారు. సోమవారం ఆయన ఆలమూరు మండల పరిధిలో చొప్పెల్ల, మడికి, చెముడులంక, నవాబుపేట, గుమ్మలేరు గ్రామపంచాయతీలలో తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి నిర్వహిస్తున్న ఇంటింటికి అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు.ఆయా కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు సంబంధిత గ్రామ కార్యదర్శిలకు డిఎల్పీవో తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా డిఎల్పీవో రాజు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రామచంద్రాపురం, మండపేట, కొత్తపేట నియోజకవర్గాలకు సంబంధించిన తొమ్మిది మండలాలలో 65 గ్రామ పంచాయతీలను ఐవిఆర్ఎస్(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) కు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈనెల మూడో వారం నుండి ఈ సిస్టమ్ ద్వారా ప్రభుత్వం నేరుగా ఆయా ఇంటి యజమాలకు ఫోన్ చేసి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుంటారన్నారు. గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు ఎలా ఉంది అనే అంశాలను ప్రభుత్వం నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వివరించారు. అందువల్ల ఈ చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిఎల్పీవో రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**మణుగూరు మార్చి 10 సూర్య న్యూస్:** మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి ఆధ్వర్యంలోపివి కాలనీలో చదువుల తల్లి సావిత్రిబాయి



పూలే 128వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీల జీవితాల్లో వెలుగులు నింపారని ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే దానికి మూల కారణం సావిత్రిబాయి పూలే త్యాగాలని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సావిత్రిబాయి పూలే త్యాగాలను పాటల రూపంలో, ఉపన్యాసాల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ బాబు, మస్తానయ్య, మహిళ ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి భక్తుల సౌకర్యాల విషయంలో

# ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం మార్చి 10 సూర్య న్యూస్ :**









కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన అన్నదానం కోసం పునఃప్రారంభించిన భవనాన్ని తాత్కాలిక అన్నదాన భవనంలో నిర్మించిన ఫ్లోరింగ్ ను అలాగే అదనపు గోశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు.పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావును అడిగి తెలుసుకున్నారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్ల కోసం వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. వెంకటేశ్వర స్వామి దర్శించుకునే భక్తుల దర్శన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఆలయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు అధికారులు తీసుకోవాలని సూచించారు. వచ్చే శనివారం భక్తులు దృష్టిలో ఉంచుకుని భక్తులకు మంచినీళ్లు చంటి పిల్లలకు పాలు అందించాలన్నారు. వృద్ధులకు వికలాంగులకు చంటి పిల్లలను గుర్తించి అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ఆలయ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదరావు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ), సెంట్రల్ డేల్టా నీటి ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాధం, ఏపుగంటి వెంకటేశ్వరరావు, ముల్లపూడి భాస్కర్ రావు, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎస్ ఐ ఎస్ రాము, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులకు

# సముచిత స్థానం

### సోము వీర్రాజు ఎం.ఎల్. సి.నియామకం

### హర్షం వ్యక్తం చేసిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల టౌన్ మార్చి 10 సూర్య న్యూస్** భారతీయ జనతా పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసిన నాయకులకు అధిష్ఠానం సముచిత స్థానం కల్పిస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి






మదు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అయిదు ఎం.ఎల్. సి స్థానాల్లో బిజెపి పార్టీ తరుపున సోము వీర్రాజు కు ఎం.ఎల్. సి.గా నియామకంపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని నమ్ముకొని పనిచేసిన వారికి అధిష్ఠానం తగిన గుర్తింపు ఇస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఖాళీ అవుతున్న అయిదు స్థానాల్లో కూటమి ప్రభుత్వం లో మూడు ఎం.ఎల్. సి లు తెలుగుదేశం ,ఒక స్థానం జన సేన,మరో స్థానంలో బిజెపి కె కేటాయించడం జరిగిందన్నారు.బిజెపి పార్టీలో నాయకులు సైతం ఊహించని విధంగా పదవులు అదృష్టంగా వస్తాయని అన్నారు.పార్టీకి అంకిత భావంతో పని చేసిన వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు.బిజెపి పార్టీ నిబద్ధతతో కూడుకున్న పార్టీ కావడంతో నాయకులకు పదవుల అందలం ఎక్కుతారని అన్నారు.కొన్నేళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన సీనియర్ నాయకులు సోము వీర్రాజు కు ఎం.ఎల్.సి.పదవి రావడం హర్షించ దగ్గ విషయం అన్నారు.కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు.

## గోవుల సంరక్షణకు అందరికి కృషి చేయాలి

**దేవరపల్లి మార్చి 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని దుద్దుకూరు గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవాలయం పునః ప్రతిష్టాపన మరియు మహా కుంభాభిషేకం కార్యక్రమానికి విచ్చేసిన



తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర నీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్ద లు స్వామివారి పట్టు వస్త్రం తో సత్కరించి స్వామివారు ఫోటోని అందించి నారు అనంతరం విశ్వ హిందు పరిషత్ దక్షిణ భారత్ భూరక్షణ ప్రముఖ్ యాదగిరిరావు ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ ఆలయాలు వద్ద గో శాలలు ఏర్పాట్లు చేసి గోవులను కాపాడుకుందాం మరియు గోవుల సంరక్షణ కు అందరూ కృషి చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో బలుసు సత్యనారాయణ, ముళ్ళపూడి దొరాజి, నున్న శివరామకృష్ణ, కరుటూరి ధనుంజయుడు, కాకర్ల హరిబాబు, ముళ్ళపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఈ సెక్యూర్ ప్లస్ నూతన సీసీ కెమెరా...

# దుకాణం ప్రారంభం

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### సీసీ కెమెరాలతో ఎన్నో ప్రయోజనాలు...ప్రతి దర్యాప్తులో కీలకంగా ఫుటేజీ

### నేర రహిత సమాజం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి:- డి.ఎస్.పి

**ఎమ్మిగనూరు టౌన్ మార్చి10 సూర్య న్యూస్** నేటి సమాజంలో భద్రతలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి సీసీ కెమెరాలు ముఖ్యంగా గ్రామాల్లో, పట్టణాల్లో రహదారుల వెంట







ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణలో ఉండే విధంగా వాటిని వినియోగిస్తున్నారు. ఇలా ఆధునిక యుగంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుంది. ఆధునిక పరికరాలు అయినటువంటి ఈ నిఘా నేత్రాలు వివిధ పట్టణంలో గ్రామాలలో పోలీసు లు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు వాటిని వినియోగిస్తున్నారు. టెక్నాలజీ ఎంత పెరుగుతున్నా నేరాలు ఘోరాలు అంతకంతకూ పెరుగుతున్న ఈ తరుణంలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని డీఎస్పీ ఉపేంద్ర బాబు అన్నారు. సోమవారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలో కర్నూల్ బైపాస్ రోడ్డులో డీఎస్పీ ఉపేంద్ర బాబు టౌన్ సిఐ శ్రీనివాసులు చేతుల మీదగా నూతన సీసీ కెమెరాలు దుకాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల టౌన్,ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో పట్టణాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.తరచుగా జరిగే గొడవలకు ఎలాంటి సాక్ష్యాధారాలు ఉండకపోవడంతో బాధితులకు సరైన న్యాయం జరగడం లేదు. ఒక్కసారి సీసీ కెమెరాల్లో రికార్డు అయిన తరువాత ఎలాంటి మార్పునకు అవకాశం ఉండదు. వాహనాలను ఢీకొట్టి పారిపోయేవారు, బైకులు దొంగిలించే వారు, మహిళల మెడలో పుస్తెలతాళ్లు అపహరించేవారు సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అవడంతో తప్పించుకునే ఆస్కారం ఉండదు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# ప్రతి భక్తునికీ సౌకర్యవంతంగా స్వామి వారి దర్శనం కల్పిస్తాం

### గత పాలకుల నిర్లక్ష్యంతో నేటికీ భక్తుల అవస్థలు

### వాటిని సరిదిద్దటం కోసం ప్రత్యేక చర్యలు పాత్రికేయ సమావేశం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు







**ఆత్రేయపురం మార్చి 10 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనంతరం అన్నప్రసాద భవనంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ తో మాట్లాడి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ 8 తారీకు శనివారం నాడు స్వామివారిని దర్శించుకోవడం వచ్చే భక్తులు ఊహించిన దాని కంటే ఎక్కువ తాకిడి పెరగటం వల్ల భక్తులకు దర్శన విషయంలో ఇబ్బందులు వచ్చాయన్నారు. అటువంటి ఇబ్బందులు మళ్లీ రాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం గత పాలకులు చేసిన నిర్లక్ష్యం నేటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తు చేశారు.వాటిని సరిదిద్దడం కోసమే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు.వాటివల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనానికి అవకాశం లభిస్తుందన్నా రు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొన్ని అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.అలాగే మిగతా అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేసి వాటిని ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.కాలి నడకన వచ్చే భక్తులకు దారిలో మరుగు దొడ్లను నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న గ్రామస్తుల కొన్ని నివాస భవనాలను దేవస్థానం తీసుకుందని వాటిని ఖాళీ చేయిస్తున్నామని భవనాలను కూల్చివేస్తామని దాంతో భక్తుల ప్రదక్షిణలు మరింత సులభతరం అవుతున్నాయని అన్నారు.భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు పూర్తి స్థాయిలో అమలు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గబ్బర్ సింగ్ వెంకటరాజు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పరుటూరి నరసింహారావు, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు, ఎస్సై ఎస్.రాము,కూటమినాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న ఉపాధి హామి కూలీల వేతనాలు

# తక్షణమే చెల్లించాలి

**ఎండలు భగ భగ- మజ్జిగ, మంచినీరు లేక కూలీలు విలవిల**

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు**

**కాకినాడ బ్యూరో మార్చి 10సూర్య న్యూస్ :** గ్రామీణ జాతీయ ఉపాధి పనులు అరకొరగా కల్పిస్తున్నారని చేసిన పనులకు జనవరి నెల నుండి వేతనాలు చెల్లించలేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు. సోమవారం ఉదయం కాకినాడ రూరల్ తమ్మవరం, పండూరు, పితాపురం, మండలం నవర,కొండవరం ఉపాధిహామి పనులు పరిశీలన కార్యక్రమం చేబట్టి ఉపాది హామీ కూలీలు సమస్యలు తెలుసుకుని వారి ఆవేదనను మధు మీడియాతో మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు కూలీలు కొనుక్కుతినే పరిస్థితిలో లేవని దానికి తోడుగా చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించికపోతే ఉపాదిహామీ కూలీలు పూట గడవని పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం ఉన్న నియోజకవర్గమని చూడకుండా అధికారులు ఉపాధి కూలీలు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనిముట్లు, మజ్జిగ, మంచినీరు, బరకాలతోనీడ సౌకర్యం ఇలాంటివి ఏమీ లేకుండా పనులు కల్పించడం చాలా బాధాకరమని వృద్ధులకి వికలాంగులకి పనిలేదని వీరికి పనికల్పించమంటే బెదిరింపు చర్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. 600రూపాయలువేతనం 200రోజులు పనిదినాలుకల్పించి తక్షణమే ఉన్నత అధికారులు వీటి మీద దృష్టి పెట్టి ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అధ్యక్షులు సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాక రామకృష్ణ, వాసంశెట్టి బాబురావు వాసించేటి మని, చీకట్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు.





ప్రజాసమస్యలను సత్వరమే

# పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు**

**ప్రతిసోమవారం అర్జీదారులకు భోజన సదుపాయం**

**నెల్లూరు మార్చి 10 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్ రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిఆర్‌డిఎ పీడీ నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.








**లష్కర్లను నియమించాలని వినతి:-** రైతుల పంట పొలాలకు నీళ్లు వదిలేందుకు లష్కర్లు లేనందున రైతులు చాలా నష్టపోతున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు ఎస్‌కె మహబూబ్, దుంపల సుబ్బారావు, కమలాకర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదని, 2023%-%24లో లష్కర్లు లేనందున 20 టిఎంసీల నీరు వృథా అయ్యాయని చెప్పారు. రైతుల పొలాలకు సక్రమంగా నీళ్లు అందించేందుకు వెంటనే లష్కర్లను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు.

**రాష్ట్రంలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలి:-** రాష్ట్ర విభజన అనంతరం మన రాష్ట్రానికి అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లేనందున దూరవిద్య విద్యార్థులు, సిబ్బంది చాలా ఇబ్బందులుపడుతున్నారని అధ్యయన కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. హైదారాబాద్‌కు అంబేద్కర్ విశ్వవిద్యాలయం చెందినందున ఈ సంవత్సరం ఏకంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్మిషన్లు నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గడిచిన మూడేళ్లు గా మన రాష్ట్రంలోని అంబేద్కర్ యూనివర్సిటీ అభ్యాసక కేంద్రాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లకు, సిబ్బందికి జీతాలు కూడా నిలిపివేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ వర్శిటీలో అడ్మిషన్లు పొందిను సుమారు 2లక్షల మంది మన రాష్ట్ర విద్యార్థులు అనేక ఇబ్బందులుపడు తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలోనే అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించాలని వారు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు:-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 309 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 133, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 13, పంచాయతీ రాజ్‌శాఖకు 16, పోలీసుశాఖకు 43, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ముక్త్యాల దేవాలయంలో హుండీ లెక్కింపు

**జగ్గయ్యపేట మార్చి10 సూర్య న్యూస్ :** మండలంలోని ముక్తేశ్వరపురం (ముక్త్యాల) గ్రామములో వేంచేసియున్న శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం ఆలయ హుండీలు తెరిచి లెక్కించారు. దేవదాయ శాఖ నంది గామ డివిజన్ తనిఖీదారు పవన్ కళ్యాణ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వియల్ ఇందిరా దత్తు తరుపున రామ్ ప్రసాద్ సమక్షములో ఈ లెక్కింపు జరిగింది.మహాశివరాత్రి ఉత్సవముల సందర్భంగా రూ 3,41,205/- ఆదాయము సమకూరినది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమములో గ్రామస్తులు, దేవాలయ సిబ్బంది, సేవాదళ్ వారు పాల్గొన్నారని ఈఓ తెలిపారు.



యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన...

# నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ కార్పొరేటర్లు

**విజయవాడ మార్చి 10 సూర్య న్యూస్** స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నందు సోమవారం నాడు మాజీ మంత్రి, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మార్చ్ 12న వైసిపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు, పశ్చిమ కార్పొరేటర్లు మండెపూడి ఛటర్జీ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, పడిగపాటి చైతన్య రెడ్డి, బాపతి కోటిరెడ్డి, గోదావరి గంగ బాబు, శిరంశెట్టి పూర్ణ చంద్రరావు, షేక్ హయత్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మార్చ్ 12న ఫీజ్ రీయంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలనీ కలెక్టర్ కార్యాలయం వద్ద వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించే యువత పోరు పోస్టర్ ను నేడు మాజీ మాంత్రి వెలంపల్లి శ్రీనివాస రావు కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు అయిదు నెలలలోనే తీవ్రమైన వెతిరేకత మూటకట్టుకున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసారో ప్రజలందరికి తెలుసన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో నిర్వహించిన సభలలో మూలాన కూర్చున్న ముసలమ్మ, మంచం మీద కూర్చున్న తాత కూడా బాటన్ నొక్కగలరన్నారు మరి నేడు చంద్రబాబు నాయుడు ఎందుకు నొక్కేలేకపోతున్నాడో చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తాము జగన్ కంటే ఒక రూపాయి ఎక్కువ ఇస్తామన్నా చెప్పిన వ్యక్తి, నలభై ఏళ్ళ ఇండస్ట్రీ అన్ని చెప్పుకున్న వ్యక్తి, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అన్ని చెప్పుకున్న వ్యక్తి, ఎన్నికల ముందు ఇన్ని హామీలు చేయలేమని, అబ్బదపు హామీలని, బూటకపు హామీలని ఇంత అనుభవం అనుకునే వ్యక్తి అప్పుడు ఎందుకు తెలియలేదు. ఇప్పుడు మేము అమలు చేయలేము చేతులెత్తేసి ప్రజలు అర్థం చేసుకోవాలంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నాడు నేడు స్కూల్ గాని, మిడ్ డే మీల్స్ గాని, స్కూల్ యూనిఫార్మ్ గాని, బ్యాగ్ లు గాని, ఇంగ్లిష్ మీడియం స్కూల్ గాని, టాబ్ లు గాని విద్యార్థులకు టాబ్ లు గాని, విద్యా దీవెన, వసతి దీవెన, ఫిజ్ రియంబర్స్మెంట్ వంటి అనేక పథకాలను జగన్ మోహన్ రెడ్డి అమలు చేసారని అన్నిటి కన్నా ముఖ్యమైనది విద్య మనం రేపటి తరాలకు ఉన్నతమైన విద్యను అందజేయకలిగితే అంతకన్నా వారికీ ఇచ్చే ఆస్థి ఇంకేమి ఉండదని ప్రతి నిమిషం విద్యావేత్తలుగా చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం త్రైమాసికం నుంచి ఒక విడత కూడా ఫీజ్ రీయంబర్స్మెంట్ చెల్లించకపోవడం. డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థులు ఫీజ్ లు చెల్లించకపోవడంతో పరీక్షలకు వెళ్ళేటపుడు ఫీజ్ బకాయిల పడకపోవడం వళ్ళ హాల్ టికెట్ లు కాలేజ్ యాజమాన్యాలు ఇవ్వకపోవడం, ఉద్యోగాలకి వెళ్లాలని సర్టిఫికెట్ లు అడుగుతుంటే ఫీజ్ చెల్లించాలని సర్టిఫికెట్ లు ఇవ్వకపోవడం వంటి జరుగుతున్నాయన్నారు. ఇంత నిర్లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులపట్ల వ్యవహరిస్తుం దన్నారు విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. నేటి విద్యార్థులే రేపటి భావితరం అని చెప్పుకునే విద్యార్థుల పట్ల కూటమి నేతలు విద్యార్థుల భవిష్యతుతో ఆడుకుంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చ్ 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గతంలో రైతన్నకు అండగా, కరెంట్ చార్జీల బాదుడు పై పోరుబాట వంటి కార్యక్రమాలు చేసిన తరువాత కూటమి ప్రభుత్వం దారిలోకి వచ్చి కొంత మంది రైతులకైనా డబ్బులు వేయడం జరిగిందన్నారు. ఇలా ప్రతి అంశం పై చురకులు వేస్తేనే ప్రభుత్వం కదులుతుందంటే మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క సమస్య పైన మా నాయకులతో కార్యకర్తలతో ప్రజలతో కలిసి రోడ్లెక్కి పోరుబాట చేస్తామన్నారు. 12వ తేదీ కోర్ట్ వద్ద నుంచి నడక దారిన బయలుదేరి కలెక్టర్ కి విద్యార్థుల ఫీజ్ బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞాపన పత్రం అందజేస్తామని తెలియజేసారు 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గతంలో జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం అడ్మిషన్ అయ్యి విద్యార్థులు చదువుకునేవారని కానీ నేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందన్నారు. చంద్రబాబు అధికారం లోకి వచ్చిన తరువాత విద్యని ప్రయివేటీకరణ చేసే విధంగానే చర్యలు కనపడుతున్నాయన్నారు. పేదవారికి విద్యను ఏ విధంగా అందించాలని చర్యలు తీసుకోకుండా ప్రజల నడుముల పై తంతున్నారన్నారు. మా ప్రాంతంలో చుస్తే ఎస్సి ఎస్టీ మైనారిటీలు ఎక్కువ ఉంటారని వారి విద్యను అభ్యసించడం కోసం అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా తుంగలోకి తొక్కారన్నారు. చంద్రబాబు నాయుడు విద్యార్థులను మోసం చేశారన్నారు ముందునుంచి వెన్నుపోటు ధోరణితోనే ముందుకు సాగుతున్నారని ముందుగా మామకు వెన్నుపోటు పొడిచిందని, 2014 నుంచి 2019 వరకు ప్రజలను వెన్నుపోటు పొడిచాడని మరల ఇప్పుడు ప్రజలను వెన్నుపోటు పొడవాడనికి సిద్ధంగా ఉన్నాదని అన్నారు ఈ సారి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోరుబాట చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భారత దేశం లో మెడికల్ కాలేజ్ లు పెంచుతామని మెడికల్ సీట్ లు పెంచుతామని ప్రధాన మంత్రి చెపుతూ వచ్చారని. జగన్ మోహన్ రెడ్డి ముందు చూపుతో 17 మెడికల్ కాలేజీలను శాంక్షన్ చేపించి తీసుకువచ్చారని దానిలో 5 మెడికల్ కాలేజ్ లు పూర్తి చేసారని మిగిలిన 12 కూడా చాలవరకు పనులు పూర్తి అయ్యాయని వాటిని కూడా తుంగలోకి తొక్కే పరిస్థితి చంద్రబాబు తీసుకువచ్చాడని ఎందుకంటే వాళ్ళ ఎల్లో బ్యాచ్ కి లాభాలు రావాలని, మెడికల్ కాలేజ్ లు నడిపే వారిని లాభాల్లోకి నడిపించాలంటే గవర్నమెంట్ ద్వారా వచినటువంటి మెడికల్ కాలేజ్ లను తుంగలోకి తొక్కాలి వాళ్లకు ఫీజ్ లు ఎక్కువుగా రప్పించి లాభాలు చేకూర్చే విధంగా చంద్రబాబు చర్యలు ఉన్నాయన్నారు. పేదవారికి మెడికల్ కాలేజ్ ఎక్కువుగా సీట్లు వస్తాయని దాని వల్ల ఫీజ్ లు కూడా తక్కువుగా ఉంటాయి అన్నే ఉద్దేశం జగన్ మోహన్ రెడ్డి ది అయితే చంద్రబాబు యొక్క ఆలోచనలు ఎప్పుడు చుసిన ప్రయివేటు వారికీ ఏ విధంగా దోచి పెట్టాలి పేద ప్రజల నడ్డి ఎలా విరచాలి అనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నారని. అన్ని వర్గాల వారు తిరగబడే రోజులు దెగ్గరలోనే ఉన్నాయని ఇప్పటి కైనా చంద్రబాబు తన పద్దతిని మార్చుకోవాలని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ఎస్సీ లో నేను పుట్టాలి ఎస్సీ లోనే నేను రెల్లిలో పుట్టాలి అన్ని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ ఎస్సి కి మీరు న్యాయం చేసారో చెప్పాలన్నారు. కనీసం గత ప్రభుత్వం లో ఇచ్చినటువంటి కార్పొరేషన్లు కూడా ఈ ప్రభుత్వంలో ఇవ్వడానికి ముందుకు రావడంలేదన్నారు. మాలలాకు అనాయాయం చేసాడు, మాదిగలకు అన్యాయం చేసాడు, రెల్లిలకు అన్యాయం చేస్తున్నాడన్నారు. గతం లో జగన్ మోహన్ రెడ్డి అడగకుండానే రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెల్లిల యొక్క ఆత్మ గౌరవాన్నీ పెంచారన్నారు. చంద్రబాబు పక్కన కూర్చొని పవన్ కళ్యాణ్ కూడా మాయ మాటలు చెపుతున్నాడన్నారు.



కన్ను కోల్పోయిన బాధితుడుని...

## పరామర్శించిన ఎన్ఎండి.ఫిరోజ్

**నంద్యాల టౌన్ మార్చి10 సూర్య న్యూస్ :** నంద్యాల క్రికెట్ సంబరాల్లో అకాతాయిలు శృతి మించి బాణాసంచా కాల్చడంతో నంద్యాల వాసి ఎడమ కన్ను కోల్పోవడంతో బాధితుడిని సంజీవనగర్ గేట్ దగ్గర గల శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి చేరుకొని బాధితుడిని పరామర్శించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో ఆదివారం సాయంత్రం నంద్యాలలో యువకులు సంబరాలు జరుపుకున్నారు. అయితే, కొందరు అకతాయిలు మద్యం సేవించి విచ్చలవిడిగా బాణాసంచా కాల్చడం తీవ్ర పరిణామాలకు దారి తీసిందన్నారు నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్‌కు చెందిన చిరు పండ్ల వ్యాపారి మాబాషా, తన పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో శ్రీనివాస్ సెంటర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలిచిన సమయంలో, కొంతమంది అకతాయిలు కాల్చిన బాణాసంచా నేరుగా అతని కంటిపై పడింది. ఈ ఘటనలో ఆయన ఎడమ కన్నుకు తీవ్ర గాయం కాగా, స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు అన్నారు . ఈ ఘటన తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాలాజీ నర్సింగ్ హోమ్‌లో వైద్యులు అత్యవసర చికిత్స అందించి, గాయం తీవ్రతను పరిశీలించిన తర్వాత, బాధితుడి ఎడమ కన్నును పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు.ఈ సంఘటన ఎంతో బాధాకరమని ఒకరి నిర్లక్ష్యం వల్ల మరొకరి కన్ను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు.ఆ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.



పిజిఆర్ఎస్‌లో ఉచిత భోజనం..

## అర్జీదారుల కళ్ళలో ఆనందం

**నెల్లూరు మార్చి 10 సూర్య న్యూస్ :** తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వచ్చే అర్జీ దారుల కోసం జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సోమవారం భోజన ఏర్పాట్లు చేయించారు.అన్న క్యాంటీన్ లకు భోజనం సరఫరా చేసే శుభోజనం వారు కలెక్టరేట్ వాన్లో భోజనం తీసుకు వచ్చి అర్జీదారులకు వడ్డించారు. అన్నం, కూర, పప్పు, పెరుగు, స్వీట్‌తో అర్జీ దారులు తృప్తిగా భోజనం చేసారు. ఇప్పటికే వచ్చె ఆర్జీదా రులకు త్రాగునీరు,వైద్య సదు పాయం, అందు బాటులో ఉంచారు. నేడు మరో అడుగు ముందుకు వేసి భోజనం ఏర్పాటు చేసారు. పేద ,ధనిక భేదం లేకుండా అందరూ తృప్తిగా భోజనం చేసారు. ప్రతి వారం దాదాపు 400-500 మంది వరకు వారి వారి సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వస్తుంటారు. ఒక్కొక్కరిది ఒక్కో సమస్య. అది భూమి సంబంధం కావచ్చు, కుటుంబ సమస్యలు కావచ్చు, ఎవరూ ఆదరించడం లేదనే వృద్ధులు కావచ్చు, ఆర్థిక సమస్యలతో భాధపడుతూ ఏదైనా ఆసరా ఇవ్వండయ్యా అని మరొకరు.. ఇలా జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు తీరుస్తారనే కొండంత ఆశ తో ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు పేదలు వస్తుంటారు. రానూ పోను బస్ చార్జీలు, ఇతర ఖర్చులు భరిస్తూ, మరలా భోజనానికి ఖర్చు ఎందుకని కడుపు మాడ్చుకుని వెళ్లే వారు కొందరు.అటువంటి వారి కష్టాన్ని గుర్తించిన జిల్లా యంత్రాంగం ఈ సోమవారం అర్జీదారుల సౌకర్యార్థం మంచి భోజనాన్ని తయారు చేయించారు. కలెక్టర్ కు అర్జీ ఇచ్చి బయటకు రాగానే ఉచిత భోజనం వడ్డీంచడం తో అర్జీదారుల ఆనందానికి అవధులు లేవు. ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు తమ సమస్యలను సావధానం గా ఆలకించి, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా, మంచి భోజనం పెట్టి కడుపు నింపారని పేదవాని ఆకలిని గుర్తించిన మనసున్న ప్రభుత్వం అంటూ వారు అనుకోవడం విశేషం.



# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ మార్చి 10 సూర్య న్యూస్** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా జోనల్ కార్యాలయాలతో పాటు 286 సచివాలయాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను శాఖధిపతులు, జోనల్ అధికారులు, సచివాలయం సిబ్బందితో సమస్యలను చర్చించి సమస్యలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలపై సూచించారు.ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సచివాలయం పరిధిలో సమస్యలను ఎలా పరిష్కరించాలి వంటి అంశాలపై చర్చించారు.ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 21 ఫిర్యాదులు అందగా అందులో ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం లో 5 అందుకున్నారు, వ్యాస్ 2, ఇంజనీరింగ్ 11, హెల్త్ 2, ఎస్టేట్ 1 , ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్య కుమారి, పి.సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఆర్ ఎఫ్ ఓ వెంకటేశ్వరరావు, జెడి (అమృత్) మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ లత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజీ సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 11 మార్చి, 2025

## చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

**ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి**

**సిపిఐ మండల కార్యదర్శి వి వెంకట రాముడు యాదవ్**

**పెద్దవడుగూరు మార్చి10 సూర్య న్యూస్** మండలని కిష్టిపాడు గ్రామంలో సీపీఐ నూతన గ్రామ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి వి



వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ, కిష్టిపాడు గ్రామంలో చేనేత కార్మికులు చాలామంది చేనేత పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు కానీ ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు సరైన ప్రోత్సాహం లేక చేనేత రంగం పూర్తిగా కుంటుపడి పోతున్నది చాలామందిస్తోమతలేక కూలిమగ్గము నేస్తూ చాలీచాలని కూలీతో జీవన పోరాటము చేస్తున్నారు, కావున ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరి నేతన్న నేస్తం సంవత్సరానికి 36 వేల రూపాయలు నేత కార్మికునికి ఇవ్వాలని ,మరియు 45 సంవత్సరాలకే చేనేత కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించాలని అన్ని విధాలుగా చేనేత కార్మిక ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. సీపీఐ నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగాఅల్లాబకాష్ ,సహయకార్యదర్శులుగా,బద్దెల రామాంజనేయులు, శేషు గోపాల్ 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రంగస్వామి, వి.రామాంజనేయులు, డి.రంగస్వామి,దాసు, చిన్న మద్దిలేటి ,గంగన్న ,చిన్న గంగులు, కంబగిరి, తదితరులు పాల్గొన్నారు.

## యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

**కోవూరు నియోజక్కవర్గంలో 30 వేల మంది గిరిజనులు వున్నారు**

**గిరిజన కాలనీలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ సెంటర్స్ ఏర్పాటు చేపట్టండి**

**దళిత బిడ్డల కోసం స్కిల్ సెంటర్ పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించండి**

**సచివాలయ స్థాయిలో ఒక నోడల్ ఆఫీసర్ నియమించి గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి : శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు/ కోవూరుమార్చి 10 సూర్య న్యూస్** ఎస్సీ, ఎస్టీల వెనుకబాటుతనం పై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అసెంబ్లీలో గళమిప్పారు. కోవూరు నియోజకవర్గంలోని దళిత, గిరిజన



సమస్యలను ఆమె సోమవారం శానసభలో ప్రస్తావించారు. కోవూరు నియోజక వర్గంలో వున్న 138 గిరిజన కాలనీలలో దాదాపు 30 వేల వరకు గిరిజనులు వున్నారని వారిలో 90 శాతానికి పైగా దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని గిరిపుత్రల దయనీయ జీతాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. నిరక్ష్యరాస్యత అవగాహనా రాహిత్యంతో పాటు చాలా మందికి ఆధార్ కార్డులు లేని కారణంగా కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. గిరిపుత్రుల దీన స్థితి చూసి ఇందుకూరుపేట మండలంలో తన చొరవతో 500 కు పైగా ఆధార్ కార్డులు చేయించిన విషయాన్ని వివరించారు. సచివాలయ స్థాయిలో ఓ నోడల్ ఆఫీసర్ ను ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సామాజికంగా వెనుకబడ్డ గిరిజనుల కోసం యువగళం పాదయాత్ర సందర్భంగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న మంత్రి లోకేష్ హామీ అమలు చేసి యానాదులను ఆదుకోవాలని అభ్యర్థించారు. పొట్ట కూటి కోసం వలసబాట పడుతూ సంచార జీవితం గడిపే యానాదులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా చేపల వేటకు వలలు, సైకిళ్ళు , ఆటోలు అందించాలని మనవి చేశారు. గత ఐదేళ్లలో మాటలు తప్ప దళితులకు ఆర్థిక లబ్ది చేకూర్చే ఏ పథకం అమలుకు నోచుకోలేదు అన్నారు.

### సావిత్రి బాయ్ పూలే నేటి తరానికి...

## ఆదర్శవంతమైన మహిళ

డా అడ్డాల సత్యనారాయణ

**కాకినాడ బ్యూరో మార్చి10 సూర్య న్యూస్** : స్థానిక సన్ రైజ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన సావిత్రి బాయ్ పూలే వర్ధంతి సంధర్భంగా ఘనమైన నివాళు



లు అర్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల మాట్లాడుతూ" సావిత్రి బాయ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారని ఆనాటి సమాజపు కట్టుబాట్లను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి 1848 మే 12 న దేశంలో బహుజనులకు మ్నెట్టమ్నెదటి పాఠశాల ప్రారంభించిన గొప్ప మహిళ సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తప్పని ధీశాలి అని కొనియాడారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసిందని పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారని తెలిపారు. ప్లేగు వ్యాధి సోకిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడరని చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10,1897 లో స్వర్గస్థులైనారని తెలిపారు. డా బొండ సూర్యారావు మాట్లాడుతూసావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారనినూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారని ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల సూపర్ వైజర్లకు గౌరవ బత్యం కొరకు

## మెమొరాండం ఇవ్వడం

**తాళ్ళపూడి మార్చి 10 సూర్య న్యూస్ :** ప్రజా గ్రీవెన్స్ లో గత 4 సంవత్సరాల నుండి ఎన్నికల విదులలో బూత్ లెవెల్ అధికారులతో సమానంగా పని చేసిన పోలింగ్ కేంద్రాల



సూపర్ వైజర్లకు గౌరవ బత్యం ఇవ్వలేదు అని అందించమని తహసీల్దార్ వారి ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారి వార్కి మెమొరాండం ఇవ్వడం జరిగినది అని ఏ.ఎస్. ఓ జోడాల అన్నారు బూత్ లెవెల్ అధికారులకు 2019 నుండి 2024 చివరి వరకు గౌరవ భత్యం అందివ్వడం జరిగింది అని సూపర్ వైజర్లకు ఒక్క అమౌంట్ కూడా అందలేదు అని కావున జిల్లాలో మరియు డివిజన్ లో పని చేసిన మొత్తం సూపర్ వైజర్లకు గౌరవ భత్యం అందించమని విన్నవిస్తూ లేఖ ను తహసీల్దార్ భారతి కి అందించారు వీరితో పాటు ఆర్.ఐ రామ కృష్ణ, సూపర్ వైజర్లు మల్లేశ్వర రావు, కిషోర్ ఉన్నారు.

# మహిళల హక్కులే మానవ హక్కులు

**కర్నూలు మార్చి 10సూర్య న్యూస్** మహిళల హక్కులే మానవ హక్కులని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శనీయులని నంది విజయలక్ష్మీ అన్నారు. స్థానిక కర్నూలు జిల్లా బి క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఆధునిక భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడవ పట్టణ పోలీసు స్టేషను సి.ఐ.శేషయ్య గారు మౌర్య హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ కంచర్ల హరిప్రసాద్ గారు ప్రారంభించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, సి.ఐ. శేషయ్య గారు,మౌర్య హాస్పిటల్ డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, ఖధీరుల్లా, ప్రజా విద్యార్థి సంఘాల నాయకులు శేషఫణి, నక్కలమిట్ట శ్రీనివాసులు, భరత్ కుమార్ ఆచారి, ఆనంద్ బాబు,ఎరుకలి రాజు, యాట ఓబులేసు, రాంబాబు, పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.ఐ. శేషయ్య గారు మాట్లాడుతూ యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక పోరాటాలు చేస్తూనే సామాజిక సేవ చేయడం మంచి పరిణామం అని, ప్రజాసంఘాలు అందరూ కూడా మహిళా ఐక్య వేదికను ఆదర్శంగా తీసుకుని









పోరాటాలతో పాటు సామాజిక సేవలో కూడా ముందు వుండాలని వారు తెలిపారు. డాక్టర్ కంచర్ల హరిప్రసాద్ గారు మాట్లాడుతూ కొంత మంది చరిత్రను వక్రీకరిస్తున్నారని నేటి యువత వాస్తవ చరిత్ర తెలుసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం నంది విజయలక్ష్మి మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె అన్నారు. ఆమె దాదాపు 150 సంవత్సరాల క్రితం భయంకరమైన ప్లేగు వ్యాధి బారిన పడిన రోగులకు తన ఇంటిని హాస్పిటల్ కి మార్చి తానే స్వయంగా చికిత్స అందించి రోగులకు సేవ చేస్తూ అదే ప్లేగు వ్యాధితో మరణించిన గొప్ప మానవతావాది ఇతర సామాజిక సమస్యల గురించి మహిళలను చైతన్య పరచడానికి 1852 సంవత్సరములో సేవామండలి అను మహిళా సంఘాన్ని స్థాపించి మహిళల హక్కులు, సాధికారత కోసం సావిత్రిబాయి పూలే గారు కృషి చేశారు. మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన సావిత్రిబాయి పూలే యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కు ఆదర్శమని ఆమె అన్నారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి, పట్నం కాన్సీరామ్, ఖధీరుల్లా, పగడాల ఆనంద్ బాబు, భరత్ కుమార్ ఆచారి, కళ్యాణి,ఎరుకలి రాజు, కటికే భాను, తాటికొండ సుంకమ్మ, సరస్వతి, లిఖిత్, నరసింహ, ఇక్బాల్ భాష, షఫీవుల్లా,శ్రీకాంత్, హరికృష్ణ,రాము, చిరంజీవి,లోకేశ్వర రెడ్డి, మేఘనాథ ఆచారి, గల్లా రవికుమార్, తదితరులు రక్తదానం చేయడం జరిగింది. మహిళా ఐక్య వేదిక సభ్యులు మరియు విద్యార్థులు స్థానిక ప్రజలు ఉచిత శిబిరంలో పాల్గొని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులందరూ పాల్గొన్నారు .

### ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల సభ్యులు

## భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు మార్చి10 సూర్య న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల సభ్యులు భాగస్వాములై ప్రకృతి వ్యవసాయ విస్తరణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం సునయన ఆడిటోరియం లో "ప్రజా భాగస్వామ్య పకృతి వ్యవసాయం - నవ సార్వత్రిక సూత్రాలు" "ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళా సంఘాలు ఆచరించవలసిన సప్త సూత్రాలు" అన్న వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళా సంఘాలు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు..సంఘ సమావేశాల్లో ప్రకృతి వ్యవసాయంపై చర్చించుకోవాలని, సంఘం లోని రైతులు అందరి ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ సూచించారు..ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో నిర్దేశించిన నవ సూత్రాలను పాటించాలని సూచించారు. మెరుగైన వ్యవసాయ పద్ధతులు, కషాయాల ద్వారా చీడపీడలను నివారించుకోవాలని, ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు, సిలింద్ర నాశకాలు మరియు కలుపు మందులు వాడకుండా, ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పండించాలని, అధిక దిగుబడులను సాధించి, మంచి ఆదాయం పొందాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ చంద్రశేఖర్, పి ఎల్ ఎం పి లక్ష్మయ్య, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, న్యాచురల్ ఫామింగ్ అసోసియేట్ మల్లికార్జున, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 25 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కొవ్వూరు మార్చి 10 సూర్య న్యూస్ :** పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో ఆదివారం నాడు రూ. 25 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అర్హత లేని మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , సూర్యదేవ రంజిత్ కుమార్ , కంఠమని రామకృష్ణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడీల పై ప్రభుత్వ నిర్బంధకాండకు

## నిరసనగా రాస్తారాకో

**చింతలపూడి మార్చి 10సూర్య న్యూస్ :** పట్టణం లో గతంలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా ప్రభుత్వానికి అంగన్వాడీ యూనియన్లకు మధ్య కుదిరిన ఒప్పందాన్ని నేటి వరకు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా






అంగన్వాడీ జేఏసీ కమిటీ లు ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు అనేకసార్లు సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయమని విన్నవించిన పెడచెవిన పెడుతూ ఒప్పం దాలను పరిష్కరించనందుకు నిరసనగా అంగన్వాడీ జేఏసీ కమిటీలు ఈరోజు చలో విజయవాడకు శాంతియుత ధర్నాలకు పిలుపునిచ్చినందున అంగన్వాడీలను విజయవాడ వెళ్లకుండా ఎక్కడికక్కడ ప్రభుత్వ నిర్బంధ కాండను ప్రయోగించి పోలీసు యంత్రాంగంచే నిలువరించే ప్రయత్నం చేసినందున చింతలపూడి అంగన్వాడీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి బోసు బొమ్మ సెంటర్లో ప్రభుత్వ నిర్బంధకాండకు వ్యతిరేకంగా, సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తా రాకోకు సిఐటియు, ఏఐటియుసి సంఘాలు, సిపిఐ,సిపిఎం పార్టీలు మద్దుత తెలియజేశాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అంగన్వాడీలకు అమలు చేయవలసినటువంటి ప్రభుత్వ ఒప్పందాలు నేటికీ అమలు చేయక కూటమీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని హామీలు అమలకు ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి కార్యకర్తలు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు 42,రోజుల సమ్మె సందర్భంగా ఇప్పుడు ఉన్నటువంటి మంత్రులు, కూటమి నాయకులు అంగన్వాడీల వద్దకు వచ్చి మీవి న్యాయమైన డిమాండ్లు అని మద్దతు తెలిపి వెళ్లి అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమైన డిమాండ్లను నెరవేర్చక,శాంతియుత ధర్నా కు వెళుతున్న అంగన్వాడీ లపై నిర్బంధకాండ ప్రయోగించడం కూటమి ప్రభుత్వం చేతకాని తనమని అన్నారు. రైతు సంఘం నాయకులు ఎస్ కె. కాలేషా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కోర్కెలు తీరుస్తామని వ్రాతపూర్వక ఒప్పందాలు అమలు చేయాలని లేనిచో బవిష్యత్ లో జరగబోయే వారి పోరాటాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కె. గురవయ్య, సీఐటీయూ నాయకులు ఆర్. ధర్మారావు, హమాలీ నాయకులు శివ, చిన్నారావు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### రాజకీయ పరిణామం మధ్య నెరణీకి గ్రామంలో...


# నిలిచిన ఉపాధి హామీ పనులు..!

**పనులు లేక ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉపాధి కూలీలు..?**

**హొళగుంద మార్చి 10 సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలు, కూలీలకు, వారి గ్రామంలో పనులు లేకపోతే అలాంటి వారికి ప్రతి ఏటా ప్రభుత్వం తరపున పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు,వ్యవసాయ కూలీలకు వలసలు వెళ్లకుండా, ఉన్న గ్రామంలోనే ఏదో ఒక పనిచేస్తూ తమకు అందిన కాటికి కూలి తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా ఎంతో కొంత వెసులుబాటు పొందేవారు. అయితే గత కొద్ది రోజులుగా (నెలపాటు) ఉపాధి హామీ పనులు గ్రామంలో చేయటం లేదని ఉపాధి కూలీలు అంటున్నారు. అయితే ఉపాధి హామీ పనులలో కూడా రాజకీయ జోక్యం జరుగుతోందని దీనివల్లే గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి స్థానికంగా రాజకీయ నాయకుల వల్ల తూట్లు పడుతున్నాయని గ్రామంలోని కొంతమంది ఉపాధి హామీ పనులు జరగకపోవటంపై చెబుతున్న వాదన. దీంతో అటు వలసలు పోలేక, ఉన్న ఊర్లో పనులు దొరకక, ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు .అయితే అదే విధంగా స్థానికంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై కూడా సోషల్ ఆడిట్ నందు కొన్ని








ఫిర్యాదులు అందాయని అయితే ఆ ఫిర్యాదులు అంత పెద్దవేమి కాదని, గ్రామంలో స్థానిక దేవర (పండుగ) కార్యక్రమం ఉండటం వల్ల ఏదో కొద్ది రోజులు పనులు జరగకపోవడం, పనులకు గ్రామ కూలీలు రాకపోవడం జరుగుతోందని, ఇది మాత్రం వాస్తవమేనని... మరి రాజకీయ జోక్యం అన్నది ఇంతవరకు తన వరకు రాలేదని ఏ పీ ఓ భక్తవత్సలం సమాధానమిచ్చారు. ఇదే విషయంపై స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ కు ఫోన్ లైన్ లో వివరణ కొరకు ఫోన్ చేస్తుండగా ఆయన ఫోన్ మాత్రం తగలకపోవడం గమనార్హం. అయితే నిజంగా నేరనికి గ్రామంలో అసలు ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయా... లేదా... రాజకీయ ప్రోద్భలంతోనే గ్రామంలో పనులు ఆగాయ అన్నది తెలియాలంటే... గ్రామంలో సంబంధిత అధికారులు పరిశీలించి దినపత్రికలో వచ్చిన విషయం వాస్తవమా...అవాస్తవమా... అన్న నిజా నిజాలు తేల్చాలి... మరి...! మరి చూద్దాం...ఏది సత్యమో...ఏది అసత్యమో.. అధికారులే తేల్చాలి...

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# బాల్య వివాహాలు నిర్మూలించాలి

**అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ షేక్ ఇంతియాజ్**

**నెల్లూరు మార్చి 10 సూర్య న్యూస్** బాల్య వివాహాలు,సతీసహగమనం నిర్మూలించడం లో,వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించటం తో పాటు మహిళలు విద్యను



నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను తెలియ జేసిన భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ (IHRPC) ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ మరియు మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ అన్నారు నెల్లూరు సిటీ మిని బైపాస్ నందు గల దంపతుల విగ్రహానికి మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం రాజ్యమేలుతున్న ఆ రోజుల్లో అనేక సంస్కరణలను అమలుపరిచిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే బాల్య వివాహాలు నిర్మూలించడం లో సతీసహగమనం నిర్మూలించటం లో వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించటం తో పాటు మహిళలు విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు అన్నారు ఉపాధ్యాయునిగా మారి అనేకమందికి మహిళలకు విద్యను అందించారు.మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం వివేకమంతమ వుతుందని ఆమె సమాజానికి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమని ఈ విధంగా స్మరించుకోవడం ఆనందంగా ఉదన్న అన్నారు అలాగే స్త్రీ అన్ని రంగాల్లో రావాలని ఆయన ఆకాంక్షించారు.

## గత ప్రభుత్వం రైతుల గురించి ఏనాడైనా

# పట్టించుకున్నారా..!

**విడవలూరు మార్చి 10 సూర్య న్యూస్ :** మండలం లో టిడిపి నాయకుల మీడియా సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో సత్తివోలు సత్యం రెడ్డి మాట్లాడుతూ అన్ని



సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం ఉండి రైతులకు ఎటువంటి న్యాయం చేశారని ప్రశ్నించిన సత్యం రెడ్డి అలాగే చెముకుల చైతన్య మాట్లాడు తూ రైతులకి మేలుకు జరగటం కోసం ఎటువంటి సలహాలైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలు కచ్చితంగా సలహాలు తీసుకుంటారని చంద్రబాబు ప్రభుత్వంలో రైతాంగం నష్టపోయిందని వైసిపి వాళ్లు అన్నారని చంద్రబాబు నాయుడు వాళ్ళనే రైతులకు మేలు జరిగిందని మా తెలుగుదేశం పార్టీ సగరువంగా చెప్తామని అన్నారు తెలుగుదేశం జెండాలోనే నా గేలి గుర్తుందని మా చంద్రబాబు నాయుడు ఎప్పుడు రైతులకు అండగా ఉంటాడని మాది రైతుల ప్రభుత్వాన్ని అన్నారు ఉనికి పోల్కోకుండా ఉండడానికి ఇలాంటివి చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులని ముంచేసారని బిజెపి నాయకుడు నాగేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు ఎన్నడూ మేలు చేయలేదని మేము కలెక్టరేట్ కెళ్ళి ధర్నా చేశామని ఆ తర్వాత పుట్టు 7000 కి కొలుచుకున్నారని పుట్టుకి 24,000 ఖర్చు అవుతుంటే అసలు రైతులని పట్టించుకోలేదని అన్నారు మూడు నాలుగు సంవత్సరాలలో రైతులు అన్యాయమైపో యారని ఐదో సంవత్సరం ఎలక్షన్ లో పట్టించుకోని చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో అడపాలశ్రీధర్ రెడ్డి, పాశంశ్రీహరి రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, ఆవుల వాసు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శంకర్ నాయక్

# ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు

**మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్**

**మిర్యాలగూడటౌన్ మార్చి 10 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే భవన్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ




ఎన్నికలలో శంకర్ నాయక్ ని ఎంపిక చేయడం శుభ సూచకం అనిమిర్యాల గూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ అన్నారు.వారు మాట్లాడుతూ శంకర్ నాయక్ గత ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తూ గ్రామస్థాయి,మండల స్థాయి, పట్టణస్థాయి, జిల్లాస్థాయి,రాజకీయాల్లో తన ముద్ర ఏర్పాటు చేసుకుని కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభ్యున్నతకు ఎంతగానో కృషిచేసిన వ్యక్తికి నేడు ఎమ్మెల్సీగా పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఎప్పటినుండో పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని పార్టీ అధిష్టానం అడుగులు వేయాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు మంచి అవకాశాలు కల్పించాలని అప్పుడే ప్రజలకు కార్యకర్తలకు పార్టీలో నమ్మకం పెరిగి రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోయే అవకాశం ఉంటుంది.కాబట్టి కాంగ్రెస్ పార్టీ లో పనిచేసిన ప్రతి సీనియర్ నాయకుడిని గుర్తించి పార్టీ కోసం ఎంతగానో కృషి చేసిన నాయకులను అధిష్టానం గుర్తించాలని ఆయన అన్నారు.శంకర్ నాయక్ నల్గొండ జిల్లా లో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎంతో కీలకమైన వ్యక్తి ఆవ్యక్తికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు తిరుమలగిరి అశోక్,అంజి గౌడ్,సత్యం, నాయిని భాస్కర్, శేఖర్ గౌడ్, శ్రీను, బాలు,తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని

# చరమగీతం పాడండి

**యువత పారు భారీగా తరలిరండి : జిల్లా సెక్రెటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి పిలుపు**

**పామిడి మార్చి 10 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట



యువతకు మోసం చేసినందుకు గాను యువత పోరు అనే కార్యక్రమం చేయాలని ఆదేశించారు. అందులో భాగంగానే అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పామిడి మండలం పట్టణంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీగా రావాలన్నారు ఎందుకంటే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి తల్లికి వందనం అని చెప్పి మాట తప్పిన ప్రభుత్వానికి భారీగా తరలి రావాలని జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు రావాలని పిలిపు నిచ్చారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికై అధిక నిధులు కేటాయించాలి

## కర్నూలు జిల్లాకు రాష్ట్ర బడ్జెట్లో అరకొర నిధులు కేటాయింపు పై నిరసన

## జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి:సిపిఐ

**దేవనకొండ మార్చి 10సూర్య న్యూస్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు కేటాయించిన అరకొర నిధుల కేటాయింపు వల్ల జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు ఆరోపించారు. సోమవారం సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల నాయకులు బి.యెస్.అబ్బాస్ అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు, వలసలు నివారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు.జిల్లాలో పశ్చిమ




ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా కర్నూలు జిల్లా నమోదు కావడం చాలా ప్రమాదకరంగా ఉందన్నారు.ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డిఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి కాలువలకు , జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందన్నారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుందన్నారు. బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయమన్నారు. కే.సీ. కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ కు బడ్జెట్లో గుండు సున్న చుట్టారని తెలిపారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు వీరాంజనేయులు, మహబూబ్ బాషా, కోదండ, శంకర్, రహమతుల్లా, శేఖర్, విజయ్, రామాంజనేయులు, దస్తగిరి, భాస్కర్, వీరేష్, కోదండ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రభుత్వాన్ని మేల్కొల్పుతూ

# యువత పోరుబాట

**కూటమి పాలనలో దగా పడ్డ యువత...ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు..నిరుద్యోగ భృతీ లేదు**

**జగన్ హయాంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మమక మార్పులు**

**ఈనెల 12న యువత పోరు ను విజయవంతం చేద్దాం :వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**కర్నూలు మార్చి 10సూర్య న్యూస్ :** విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న యువత పోరు ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న యువత పోరు



కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి ఓ హెచ్చరికగా ఉండాలన్నారు. అనంతరం వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. మరీ ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రూ.1.30 లక్షల అప్పుల భారాన్ని ప్రజలపై మోపి ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి తొలి ఏడాది ఎగనామం పెట్టారని విమర్శించారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఇక 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. దీనివల్ల పేద కుటుంబాలకు చెందిన పిల్లలు వైద్య విద్యను అభ్యసించే అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10 గం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోవు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**కూటమి ప్రభుత్వ మెడలు వంచుదాం:-** విద్యార్థి, యువత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మానసపుత్రిక అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. వైఎస్ జగన్ 2019లో సీఎం అయ్యాక అప్పటి టీడీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1790 కోట్ల బకాయిలను సైతం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. చంద్రబాబు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అటకెక్కిస్తున్నారు, చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపై పెట్టారని, విద్యాశాఖ మంత్రిగా లోకేష్ యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టిసారించాలని హితవు పలికారు. 9 నెలల కాలంలో ఒక్కరికీ ఉద్యోగాలు రాలేదని, కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ హామీల అమలు బాధ్యతను తీసుకోవాలన్నారు.

## ఉపాధిలో పెండింగ్ వేతనాలు

# వెంటనే ఇవ్వాలి

**అడిగిన వారందరికీ పని కల్పించాలి: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్**

**దేవనకొండ మార్చి 10సూర్య న్యూస్ :** తొమ్మిది వారాలుగా కష్టపడి, ఎర్రని ఎండకి కష్టం చేసిన ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నిరసి స్తుందని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీల సమస్యలపై గ్రామ సచివాలయం ముందు ఆందోళన భాగంగా మండలంలోని తెర్నేకల్ దేవనకొండ కుంకనూరు గ్రామాలలో సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి మహబూబ్బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో





వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ సీనియర్ నాయకులు బజారి లు మాట్లాడుతూ రెండు నెలలకు పైగా చేసిన కష్టానికి కూలీలు ఇవ్వకుంటే ఉపాధి కూలీలు ఎలా బతకాలని ప్రభుత్వం కావాలనే పథకం ప్రకారం వేతనాలు ఇవ్వకుండా పని అడగకుండా ఉపాధి హామీ చట్టాన్ని పిచ్చి కుక్కను చేసి చంపేసే విధంగా ప్రవర్తిస్తుందని, కరువు ప్రాంతమైన కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ చట్టం ద్వారా చాలామంది జీవనం సాగిస్తున్నారని దీని కొనసాగింపు లో ప్రభుత్వాల పక్షపాత వైఖరిని వ్యవసాయ కార్మిక సంఘం ఖండిస్తుందని పేర్కొన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించి పని దినాలు పూర్తయిన వారికి అదనంగా పని దినాలు ఇవ్వాలని పని ప్రదేశంలో కల్పించాలని వారు డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలలో ఎక్కువ పేదలు ఉన్నారని అందరికీ భూమి ఇల్లు ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో గ్రామీణ కూలీల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం దశల వారి ఆందోళన నిర్వహిస్తుందని ఈ నేపథ్యంలో ఈ నెల 12వ తేదీన చలో విజయవాడకు వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, రామాంజనేయులు, లక్ష్మీరెడ్డి, హనుమంతు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరుతో ప్రభుత్వానికి హెచ్చరిక

**కూటమి పాలనలో అన్ని వర్గాలకు మోసం...ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు..నిరుద్యోగ భృతీ లేదు...జగన్ హయాంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మమ మార్పులు**

**ఈనెల 12న 'యువత పోరు'ను విజయవంతం చేద్దాం...గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి పిలుపు**

**గుంతకల్లు మార్చి 10 సూర్య న్యూస్ :** విద్యార్థులు,నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక పంపుదామని వైఎస్ఆర్సీపీ గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'యువత పోరు' పోస్టర్లు విడుదల చేయటం జరిగింది.ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూఈనెల 12వ తేదీన నిర్వహించనున్న 'యువత పోరు' కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి ఓ హెచ్చరికగా ఉండాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రూ.1.30 లక్షల అప్పుల భారాన్ని ప్రజలపై మోపి ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు.అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి తొలి ఏడాది ఎగనామం పెట్టారని విమర్శించారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,200 చెల్లించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు,వారితల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఇక 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. దీనివల్ల పేద కుటుంబాలకు చెందిన పిల్లలు వైద్య విద్యను అభ్యసించే అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10 గం అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి 'యువత పోరు'






ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ వరకు కొనసాగుతుం దన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**కూటమి ప్రభుత్వ మెడలు వంచుదాం:-** విద్యార్థి, యువత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వ మెడలు వంచుదామని మానసపుత్రిక అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు 2019 లో సీఎం అయ్యాక అప్పటి టీడీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1790 కోట్ల బకాయిలను సైతం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. చంద్రబాబు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అటకెక్కిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల తాను వేలికి ఉంగరం పెట్టుకున్నానని, అది తన ఆరోగ్య పనితీరును ఎప్పటికప్పుడు తెలియజేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. అదే ఉంగరం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేయదా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రెడ్‌బుక్ పేరుతో వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపై పెట్టారని, విద్యాశాఖ మంత్రిగా లోకేష్ యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టిసారించాలని హితవు పలికారు. 9 నెలల కాలంలో ఒక్కరికీ ఉద్యోగాలు రాలేదని, కేవలం లోకేష్ మాత్రమే మంత్రి ఉద్యోగం తెచ్చుకున్నారని విమర్శించారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ హామీల అమలు బాధ్యతను తీసుకోవాలన్నారు.ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి , గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ ఏన్.భవాని ,వైస్ చైర్మన్ మైమున్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.వి.ఆర్ మోహన్ ,కౌన్సిలర్స్ సుమో భాషా ,కుమారి , నిలవతి , వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఆర్ ఖాలిల్, మండల అధ్యక్షులు రాము, వైయస్సార్ ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంశి యాదవ్,యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ భాసిద్,విద్యార్థి విభాగం అధ్యక్షులు నారప్ప, బిసి సేల్ అధ్యక్షులు రంగానాయకులు, ఎస్సీ సేల్ అధ్యక్షులు సాయిపోగుల విరేష్,వాణిజ్య విభాగం అధ్యక్షులు షాబుద్దిన్,ఇంటిలెక్చుర్ విభాగం అధ్యక్షులు యుగేంద్రార్ రెడ్డి,రైతు విభాగం అధ్యక్షులు బాబూరావు, ఎస్సీ సేల్ సీనియర్ నాయకుడు భవన్న,వార్డ్ ఇంచార్జులు శిన,దర్గనాయుడు, మండల నాయకులు జయరామ్ రెడ్డి, మైనారిటీ నాయకులు నూర్ నిజామి,అడ్వకేట్ ఆరిప్, సిపాయి భాషా, ఎంఎం రేహమన్, తదితర నాయకుల,కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 11 మార్చి, 2025

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

**రావులపాలెంలో పాల్గొన్న యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్**

**రావులపాలెం మార్చి 10 సూర్య న్యూస్** : రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అరికట్టేందుకు మేధావులు మౌనం విడాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్ యువజన విభాగం అధ్యక్షులు రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పిల్లి సూర్య ప్రకాష్ అన్నారు. సోమవారం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువతతో కలిసి యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు మార్చి 12వ తేదీన యువత పోరు అనే కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది ఆ కార్యక్రమానికి అందరూ వచ్చి జయప్రదం చేయాలని కోరారు . వైసిపి ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల నిధులతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి అనుచరులకు తక్కువ రేటుకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు.రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసత దీవెన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వ విధానాల వల్ల పేద విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులను ప్రశ్నించేందుకు రాష్ట్రంలో మేధావులు మౌనం వీడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజా పరిష్కారాల వేదిక...
# పీజీఆర్ఎస్కు 594 అర్జీలు

**కాకినాడ బ్యూరో మార్చి 10 సూర్య న్యూస్** ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరి ష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ,పాడా పి.డి శ్రీధర్, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 594 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



## పోటీలలో గెలుపొందిన
# విజేతలకు అభినందనలు

**హిందూపురం మార్చి 10 సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ వారు నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని, విజేతలుగా నిలిచిన వారికి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రగతి, సిబ్బంది అభినందిం చారు. స్థానిక కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడు తూ, గత సంవత్సరం కూడా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ వారు నిర్వహించిన వివిధ పోటీలలో కూడా తమ కళాశాల విద్యార్థులే రెండు ఈవెంట్లలోను జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా ఎస్పీ నుండి బహుమతులు అందుకున్నారన్నారు.ఈ సంవత్సరం కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ నిర్వహించిన పోటీలలో తమ కళాశాలలో బీకామ్ , బీఎస్సీ, బి ఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న మదీహా, వైష్ణవి, నిఖిత లు వకృత్వం, వ్యాసరచన పోటీల్లో వరుసగా విజేతలై జిల్లా ఎస్పీ నుండి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకోవడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థులకు హిందూపూర్ డివిజన్ పోలీసుల నుండి మంచి సహకారం, ప్రోత్సాహం లభించా యన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్న స్థానిక డిఎస్పీ మహేశ్ సహకారంతో తమ విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై, మహిళా చట్టాలపై ఇదివరకే అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా విద్యార్థినులలో సంబంధిత అంశాలపై చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. వెంకటేశులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



## చెత్త నుండి సంపద తయారీ కేంద్రంపై అవగాహన సదస్సు

**హొళగుంద మార్చి10 సూర్య న్యూస్:** మండలంలోని ఎండి హాల్లి గ్రామంలో సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ రాజకుమార్ పారిశుధ్య కార్మికులతో కలిసి గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ డిపిఓ మరియు ఎంపీడీవో విజయ లలిత, ఈవోపీఆర్డి చక్ర వర్తి ఆదేశానుసారం గ్రామంలో వీధులలో పర్యటించే చెత్తాచెదారాన్ని సేకరించి చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించి సహజ ఎరువు ఏవిధంగా తయారు చేస్తారో ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు తమ వద్ద ఉన్న తడి పొడి చెత్తను వారి ఇళ్ల వద్ద వచ్చే కార్మికులకు అందజేసి సహకరించాలని కోరారు.



# బడిలో నీటి కష్టాలు... తాగునీటికి విద్యార్థులు అవస్థలు

**త్రాగునీటి కోసం వెళ్లాలంటే విద్యార్థులు రోడ్డు బయటకు వెళ్లాల్సిందే**

**నందవరం మార్చి10 సూర్య న్యూస్** నందవరం లో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 10 రోజులుగా త్రాగునీటి సమస్యను విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం లక్షల ఖర్చులు పెట్టి ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తే. దానిని ఉపయోగించ కుండా దిష్టిబొమ్మల మూలన పడేశారు. విద్యార్థులకు కనీసం నీటి కష్టాలు తీరలేదు. 900 మంది పైగా వున్న ప్రభుత్వ పాఠశాలలో నీటి కష్టాలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ కారణాల చేత నీటి కులాలను రిపేరు చేయించకుండా పాఠశాల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సోమవారం మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కునేందుకు పాఠశాల బయట ఉన్న సబ్ స్టేషన్ నీటి కులాయకు వద్దకు విద్యార్థులు పరుగులు తీయాల్సి వస్తోంది. విద్యార్థులు అధికంగా ఉన్నచోట మరుగు దొడ్లకు వెళ్లాలంటే చాలీచాలని నీటితో ఇబ్బందులు పడుతున్నారు. మునుముందు తాగునీటి అవసరం మరింత పెరిగే అవకాశం ఉండొచ్చని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాఠశాల అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలువురు కోరుతున్నారు.





# యువత కోసం వైఎస్సార్సీపీ ఉద్యమ బాట..

**విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లితండ్రులతో కలసి చంద్రబాబు సర్కార్పై నిరసన గళం**

**మార్చి 12న యువత పోరు పేరుతో జిల్లా కేంద్రంలో ర్యాలీ..కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**ఇన్చార్జిలు, విద్యార్థి సంఘ నేతలతో కలసి పోస్టర్ ఆవిష్కరణ**

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపు**

**నెల్లూరు మార్చి 10 సూర్య న్యూస్ :** ఫీజు రియింబర్స్మెంట్ బకాయిల్ని చెల్లించుకుండా, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యార్థులను చదువులకు దూరం చేయడంతో పాటు నిరుద్యోగులను దగా చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ఉద్యమబాట పట్టనున్నట్లు చెప్పారు. మార్చి 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లితండ్రులు, నిరుద్యోగులతో కలసి పోరుబాట చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆరోజు బుధవారం ఉదయం 10గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ను కలసి వినతి పత్రం అందజేయడం జరుగుతుం దన్నారు. వైఎస్సార్సీపీ తలపెట్టిన 'యువత పోరు'కు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్ను పలు నియోజకవర్గాల ఇన్చార్జిలు, విద్యార్థి సంఘ నాయకులు, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే పోస్టర్ ను ఆవిష్కరించారు. సోమవరం తన నివాసంలోని పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు అన్ని రంగాల వారిని మోసం చేసినట్లుగానే విద్యార్థులను, యువతను కూడా మోసం చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు కంటతడిపెడుతున్న పరిస్థితులు ఏర్పడిందని చెప్పారు. ఫీజు రియింబర్స్మెంట్ లేకపోయేసరికి కళాశాల యాజమాన్యాలు ఫీజు బకాయిలున్నాయని విద్యార్థులకు హాల్టికెట్లు ఇవ్వడం లేదని దీంతో పరీక్షలను రాయనివ్వడం లేదన్నారు. పరీక్షలు రాసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులు ఇటు పరీక్షలు రాయలేక, అటు ఉన్నత విద్యను అభ్యసించలేక మానసికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సందర్భాల్లో తల్లితండ్రుల దగ్గర నుంచి అన్ని వర్గాల ప్రజల కోసం వైఎస్సార్సీపీ పోరాటం చేయడం జరిగిందన్నరు. రెండు మూడు సందర్భాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకున్నా అప్పటి పరిస్థితులు దృష్ట్యా శాసనమండలి ఎన్నికలు రావడంతో వాయిదా పడిందన్నారు. అయితే ఇలోపు చంద్రబాబు మనసు కరిగి విద్యార్థులు, యువతపై కనికరిస్తారేమోననుకుంటే ఆయన ఈరోజు నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు విద్యనభ్యసించే అవకాశం లేకుండా చేసేటటువంటి దుర్మార్గమైన పరిపాలన చంద్రబాబుది అని చెప్పారు. విద్యార్థులు తమ భవిష్యత్తు బాగుండాలన్న ఉద్దేశంతో వారికి విద్యనభ్యసించడంలే ఇబ్బందులు ఉండకూడదని దివంత నేత డాక్టర్ వైఎస్సార్ ఫీజు రియింబర్స్మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆతరువాత ఈపథకాన్ని వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎక్కడా ఇబ్బంది లేకుండా కొనసాగించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా కొనసాగుతుందని తలచి అనేక మంది విద్యార్థులు స్కూల్స్లో చేరడం జరిగిందన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున తల్లికి వందనం కింద నగదు జమ చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు తొలి సంవత్సరంలోనే రిక్తహస్తం చూపించారన్నారు. నాడు%-%నేడు కార్యక్రమాన్ని నీరు గార్చారని, అలాగే ఫీజురియింబర్స్మెంట్కు సంబంధించి ఫీజు బకాయిలు చెల్లించకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రూ.8వేలకోట్లు ఖర్చుతో ఆంధ్రరాష్ట్రంలో 18మెడికల్ కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేట్ పరం చేయడం, కొన్ని దగ్గర్ల మాకు సీట్లు అవసరం లేదని ఎంసీఐకి రాయడం వంటి దుస్సాహసం ఏ ముఖ్యమంత్రికానీ ఏప్రభుత్వం కానీ చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని లేని వారికి నిరుద్యోగ భృతి ద్వారా నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తానని చెప్పి మొండి చెయ్యిచూపించారన్నారు. విద్యార్థులు, యువకుల జీవితాలతో చంద్రబాబు చెలగాటమాడే విధంగా ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు దుష్టపరిపాలన కొనసాగుతుందని దీంతో విద్యార్థులు, వారి తల్లితండ్రులు, యువకులు, నిరుద్యోగుల్లో ఆందోళన ప్రారంభమైందన్నారు. వారందరికి అండగా ఉండి టీడీపీ కూటమి ప్రభుత్వం మెడలు వంచి చంద్రబాబు ద్వారా నిధులు విడుదల చేయించి వారందరికి విద్య సజావుగా సాఫీగా కొనసాగించేవిధంగా అలాగే యువతకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రయతించడం లేని పక్షంలో పోరాడేందుకు వైఎస్సార్సీపీ నడుం బిగించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపైన మరింత ఉధృతం చేస్తామని ఇకనైనా చంద్రబాబు తనతపులు తెలుసుకుని విద్యార్థులు, యువకులతో చెలగాటం ఆడకుండా వారికి చెప్పిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 12న నిర్వహించే యువత పోరు కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి విద్యార్థులు, వారి తల్లితండ్రులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా సోదరులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.





**మహిళల యొక్క హక్కులను చట్టాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే**
# సుఖవంతమైన జీవితంలో లభిస్తుంది

**లాయర్ సుమలత, ఆర్డిటి-ఏటిఎల్ శ్రీనివాసులు.**

**ధర్మవరం మార్చి 10సూర్య న్యూస్** మహిళల యొక్క హక్కులను, చట్టాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే సుఖవంతమైన జీవితంలో లభిస్తుందని లాయర్ సుమలత, ఆర్ డి టి ఏ టి ఎల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీవో హోములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు విచ్చేశారు. ఈ కార్యక్రమం ధర్మవరం మండలంలోని ఓబుల నాయన పల్లి గ్రామ క్లస్టర్ ఆధ్వర్యంలో 90 సంఘాలు, 29 గ్రామ మహిళల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. తొలుత పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీ చేత పట్టుకొని మహిళల యొక్క హక్కులు వాటి చట్టాలపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం లాయర్ సుమలత, ఆర్ డి టి ఎ టి ఎల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హక్కులను, చట్టాలను దుర్వినియోగం చేయకుండా సమాజానికి కుటుంబానికి ఉపయోగించుకోవాలని తెలిపారు. అప్పుడే మహిళలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా దేశము, రాష్ట్రములలో మహిళలపై దాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ దాడులను ఎదుర్కోవాలంటే ప్రతి మహిళ ఝాన్సీ లక్ష్మీబాయిల ఎదగాలని తెలిపారు. హక్కులను కాపాడుకొనుట అభివృద్ధి బాటలో నడవటం లాంటి పలు అంశాలను మహిళలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. మహిళలు వివక్షతతో కూడినటువంటి వాటిని తగ్గించుకోవాలని, కుటుంబములో ఆడా మగా అనే తేడా లేకుండా అందరినీ సమానంగా చూడాలని, కుటుంబ పనులలో కూడా తేడా ఉండరాదని వారు సూచించారు. తదుపరి ఆర్ డి టి సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కూడా వివరించడం జరిగిందని, పేదల పాలిట కల్పతరువు ఆర్డిటిసంస్థ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబులాయన పల్లి మహిళలు, పురుషులు, ఆర్ డి టి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ప్రణయ్ హత్య కేసులో ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు తీర్పు పట్ల**
# హర్షం వ్యక్తం చేసిన కొప్పాల రఘు

**నెల్లూరు మార్చి 10 సూర్య న్యూస్ :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు సంచలనం తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నెల్లూరు నగర, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ మిర్యాలగూడె పట్టణానికి చెందిన మారుతీ రావు అగ్రకులానికి చెందిన తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో 2018 సెప్టెంబర్ 14న సుఫారీ గ్యాంగ్ తో ప్రణయ్ ను అతి దారుణంగా హత్య చేయించిన విషయమై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక పోలీస్ యంత్రాంగం విచారణ చేపట్టి 8 మంది నిందితులుగా పేర్కొంటూ 2019లో చార్జిషీట్ దాఖలు చేసిన తీరు పట్ల పోలీసులు కృషి ఎంతో ఉందని తెలిపారు.సుమారు ఐదేళ్ల పైగా కోర్టులో విచారణ సాగగా ఇటీవల వాదనలో ముగించిన వెంటనే నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు తుది తీర్పును వెలువరించిందని తెలిపారు.ఈ కేసులో ఎ2 గా ఉన్న నిందితుడు సుభాష్ కుమార్ శర్మకు ఉరిశిక్ష విధించి మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పును వెల్లడించిన ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు న్యాయస్థానాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసిన కొప్పాల రఘు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు వారి నుంచి 41ఎ నోటీస్ తీసుకున్నంత మాత్రాన గౌరవ న్యాయస్థానం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ విద్యార్థి సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి గోపాల్, అంబేద్కర్ మిషన్ నాయకులు కోడూరు నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



**మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో**
# రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు

**తాళ్ళపూడి మార్చి 10 సూర్య న్యూస్ :** మండలం లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మరియు ఆర్య వైశ్య సంఘం సహకారంతో శ్రీ సొలస సత్యనారాయణ దమయంతి ఫంక్షన్ హాల్ నందు శనివారం నాడు రక్తదాన శిబిరాన్ని తాళ్ళపూడి మండల ఆర్యవైశ్య గౌరవ ఛైర్మన్ సింహాద్రి జనార్దన్ రావు, మరియు ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్ యండపల్లి శేఖర్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో తాళ్ళపూడి మానవత వారి ఆహ్వానం మేరకు చాగల్లు-కొవ్వూరు మండల మానవత ఛైర్మన్లు జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ , ఎన్ఆర్ఐ డైరెక్టర్ ఆతుకూరి వెంకటేశ్వరరావు , తాళ్ళపూడి వైనాట్ హోమ్ అప్లయన్సెస్ స్టాఫ్ జుజ్జవరపు శివ మొదలకు వాళ్ళు వారి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగడంతో తాళ్ళపూడి మానవత ప్రసిడెంట్ అంకం సురేష్, ట్రెజరర్ శ్రీ ఎ.వి. హనుమంత రావు మాష్టారు, ఆత్మీయ సహకార కమిటీ ఛైర్మన్ గుప్తా , సెక్రటరీ సనపల రాజశేఖర్, అదదారి వెంకటేష్, పి.దుర్గాప్రసాద్,శంకర్ బాల .అనిల్, తలారి రామ్ వెరీహన్, గోకవరపు మాణిక్యం మరియు మునేశ్వరరావులు పాల్గొని ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు , ఈ సందర్భంగా రక్తదాన శిబిరం లో రక్తదానం చేసిన వారు సుమారుగా 50 మంది నిర్వాహకులకు పండ్లు, మరియు హెల్త్ డ్రింక్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి తాళ్ళపూడి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ తరుపున అధ్యక్షులు అంకెం సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు .

